RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 255 ఆదివారం, ఫిబ్రవరి 01 2026, పేజీలు - 8 వెల : 3/-




# మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ స్ట్రాటజీ

# సీఎం రేవంత్ కీలక సూచనలు



**హైదరాబాద్ :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని అధికార కాంగ్రె స్ పార్టీ భావిస్తోంది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటిన హస్తం పార్టీ పట్టణపోరులోనూ అదే రిపీట్ చేయాలనుకుంటుంది. ఈ మేరకు వ్యూహాలకు పదును పెడుతో ంది. తాజాగా..మున్సిపల్ ఎన్నికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా నుండే సమీక్షా సమా వేశం నిర్వహి ంచారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ జూమ్ మీటింగ్ ఏర్పాటు చేయగా అందులో సీఎం రేవం త్ రెడ్డి సైతం పాల్గొన్నారు. ఈ జూమ్ మీటింగ్‌లో జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ మీనాక్షి చౌదరి పాల్గొన్నారు.మున్సిపల్ ఎన్నికల నివేదికను మంత్రులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికలపై సీఎం మంత్రులకు కీలక సూచనలు చేశారు. 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో 90శాతం స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని టార్గెట్ నిర్దేశించారు. ఎక్కడా కూడా రెబల్స్ బెడద లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా రెబల్స్ బరిలో ఉంటే వారితో మాట్లాడని.. ఫిబ్రవరి 3న నామినేషన్లకు తుది గడువు ఉండటంతో ఆ లోపు వారితో విత్‌డ్రాలు చేయించాలని ఆదేశించారు. ఎక్కడ కూడా రెబల్స్ పోటీలో ఉండొద్దని అలా ఉంటే.. పార్టీకి ప్రమాదమని హెచ్చరించారు. టికెట్లు రాని వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపు ఇస్తామని హామీ ఇవ్వాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అందరికీ అడంగా ఉంటుం దని.. నాయకులకు తగిన ప్రతిఫలం దక్కుం దని చెప్పారు.ఇదిలా ఉండగా.. తెలంగాణలో ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు జరగను న్నాయి. ఫిబ్రవరి 13న కౌంటింగ్, ఫిబ్రవరి 16న మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్ల ఎన్నిక జరగ నుంది. ఈ నెల 28న నామినేషన్ల ప్రక్రియ మొదలవ్వగా జనవరి 30న ముగిసింది. ఫిబ్రవరి 3న విత్ డ్రాలకు అవకాశం కల్పించగా.. చాలా చోట్ల రెబల్స్ బరిలో నిలిచారు. ఈ ఎన్నికలను అధికార కాంగ్రెస్‌తో పాటు ప్రధాన పార్టీలు బీఆర్ఎస్, బీజేపీలు, ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఎలాగానై పట్టునిలుపుకోవాలని అన్ని పార్టీలు భావిస్తున్నాయి.

## కేసీఆర్ హయాంలో అవినీతికి

# పాల్పడ్డారు

**ఖమ్మం జిల్లా, జనవరి 31 :** కేసీఆర్ హయాంలో భారీగా అవినీతికి పాల్పడ్డారని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో దొరల పాలనలో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. వారి అకౌంట్‌లు నింపుకోవాలని చూశారే తప్ప.. పేదల సంక్షేమానికి కృషి చేయలేదని ధ్వజమెత్తారు. రెండుసార్లు మాయమాటలు చెప్పి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిందన్నారు. వారి స్వలాభం కోసం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని ఎద్దేవా చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ సాయి ప్రభాత్ నగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.పేదలందరికీ ఇళ్లు.తెలంగాణ వ్యాప్తంగా ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో 32 డివిజన్లను మొత్తం తామే కైవసం చేసుకోబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రజల దీవెనలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి కోసం పని చేస్తున్నామని వివరించారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.22,500 కోట్లతో ఇళ్లు ఇచ్చామని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇస్తామని భరోసా కల్పించారు.అన్ని సౌకర్యాలు కల్పిస్తాం..ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే రోల్ మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పేదవారి కష్టం తెలిసిన పెద్ద కొడుకుగా ఇక్కడి వారికి అన్ని సౌకర్యాలూ కల్పిస్తానని చెప్పుకొచ్చారు. గడిచిన రెండేళ్లలో ఏదులాపురం 5, 6 డివిజన్లలో రూ.19 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. వచ్చే వర్షాకాలం నాటికి మున్నేరు రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామన్నారు. ఎఫ్‌సీఐ గోడౌన్‌ను ఇక్కడ నుంచి తరలిస్తామని మంత్రి పేర్కొన్నారు.



# సిట్ విచారణకు కేసీఆర్

- ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు సిట్ నోటీసులపై నేతలు,
- న్యాయవాదులతో కేసీఆర్ సమాలోచనలు
- సిట్ విచారణకు కేసీఆర్ హాజరయ్యే అవకాశం
- నిన్నటి నుంచి ఎర్రవల్లిలోనే ఉన్న కేటీఆర్, హరీశ్‌రావు



**హైదరాబాద్, జనవరి 31 :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సిట్ విచారణకు హాజరుకావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠంగా మారింది. గత కొద్ది రోజులుగా నోటీసుల చుట్టూ జరుగుతున్న వివాదానికి తో ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.ఎర్రవల్లి నుంచి నందినగర్‌కు..ప్రస్తుతం ఎర్రవల్లిలోని తన ఫాంహౌస్‌లో ఉంటున్న కేసీఆర్, ఆదివారం) ఉదయమే హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ నందినగర్‌లో గల తన నివాసానికి చేరుకో నున్నారు. నిబంధనల ప్రకారం 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారి నివాసం వద్దే విచారించాలనే నిబంధనను దృష్టిలో ఉంచుకుని, కేసీఆర్ తన ఇంట్లోనే అధికారులకు అందుబాటులో ఉండనున్నారు.కీలక సమావేశం తర్వాతే నిర్ణయం..సిట్ విచారణకు హాజరయ్యే ముందు కేసీఆర్ తన ముఖ్య అనుచరులు, న్యాయ నిపుణులతో భేటీ కానున్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలతో కలిసి రాజకీయంగా ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై చర్చించనున్నట్లు సమాచారం. న్యాయవాదుల బృందంతో సమావేశమై, అధికారుల ప్రశ్నలకు ఎలా సమాధానం ఇవ్వాలి, చట్టపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించిన తర్వాతే మధ్యాహ్నం 3 గంటలకు అధికారులకు అందుబాటులోకి రానున్నారు. రాజకీయ ప్రాధాన్యత..కేసీఆర్ నివాసానికి (శుక్రవారం) అర్ధరాత్రి సిట్ అధికారులు నోటీసులు అంటించడంపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో కేసీఆర్ స్వయంగా విచారణకు సహకరించడం ద్వారా ప్రభుత్వానికి, పోలీసులకు ధీటైన సమాధానం ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.ల

## ఇంటర్ విద్యార్థులకు అలర్ట్

**హైదరాబాద్ :** తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసింది. తెలంగాణ ఇంటర్మీ డియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య మీడియా సమావేశంలో పరీక్షల షెడ్యూల్, ఇన్విజిలేషన్ కొత్తగా ప్రవేశపెట్టిన నిబంధనలను వివరిం చారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు.1440 కేంద్రాల ఏర్పాటు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1440 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్పెల్ 1, స్పెల్2గా ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నట్లు వివరి ంచారు. 2,74,007 మంది ఎంపీసీ విద్యా ర్థులు, 1,33,415 మంది బైపీసీ విద్యార్థులు, 1,18,770 మంది వొకేషనల్ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5వరకు ప్రాక్టికల్స్ జరుగుతాయని చెప్పారు. పరీక్షల కోసం 7,559 అధికారులను నియమించినట్లు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య స్పష్టం చేశారు.

## ముగిసిన జీహెచ్ఎంసీ కౌన్సిల్ చివరి మీటింగ్

# మెగా బడ్జెట్‌కు ఆమోదం



**హైదరాబాద్, జనవరి 31:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి పదవీకాలం ఫిబ్రవరి 10తో ముగియనుంది. ఈ నేపథ్యంలో శనివారం చివరి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వివిధ పార్టీల కార్పొరేటర్ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేసీఆర్ హయాంలో జీహెచ్ఎంసీ అప్పుల పాలైందని, అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళన చేశారు. అయితే మేయర్ గద్వాల విజయలక్ష్మి నచ్చచెప్పడంతో ఇరు పార్టీల కార్పొరేటర్లు సర్దుమణిగారు. అనంతరం 2026-27 బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది.

**బడ్జెట్ వివరాలు:**

**జీహెచ్ఎంసీకి వివిధ మార్గాల్లో వచ్చిన ఆదాయం : రూ.6,441కోట్లు**

**జీహెచ్ఎంసీ ఖర్చు : రూ.4,057కోట్లు**

**రెవెన్యూ మిగులు : రూ.2,384 కోట్లు**

**జీహెచ్ఎంసీ రెవెన్యూ గ్రాంట్స్ : రూ.400 కోట్లు**

**కొత్తగా విలీనమైన మున్సిపాలిటీల కోసం కేటాయింపులు: రూ.2,260 కోట్లు**

**విలీనమైన 27 మున్సిపాలిటీల నుంచి వచ్చిన రెవెన్యూ : రూ.1,860 కోట్లు**

నా బాధ్యత మరువను: మేయర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. 'ఇది మా చివరి సమావేశం. భావోద్వేగంతో కూడుకున్నది. ప్రతి నిర్ణయం వెనుక మీ బాధ్యత కనిపించింది. ఉద్యోగులు, సిబ్బంది సమర్థంగా పని చేశారు. నగర అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిది. అంతా కలిసికట్టుగా పని చేశారు. ప్రజలకు మెరుగైన సేవల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. జాతీయ స్థాయిలో అవార్డులు, రివార్డులు లభించాయి. పదవి ముగిసినా నా బాధ్యత మరువను. నగరం మరింతగా అభివృద్ధి చెందేందుకు నా వంతు కృషి చేస్తాను' అని విజయలక్ష్మి వెల్లడించారు.

# అక్రమ కేసులను ఎదుర్కొంటాం

## సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ధ్వజం



**హైదరాబాద్, జనవరి 31 :** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై సిట్(స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీమ్) విచారణ కొనసాగిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ అధికారులు నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. ఈ నోటీసులపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు(ఖు=) స్పందించారు. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అర్ధరాత్రి నోటీసుల డ్రామా..'తెలంగాణ సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంది రేవంత్ రెడ్డి గారూ? స్వయంగా కేసీఆర్ గారే తానుంటున్న నివాసం అడ్రస్‌తో సహా మీ పోలీసులకు రిప్లై ఇచ్చాక కూడా ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గేటుకు నోటీసులు అంటించి.. పైశాచిక ఆనందం పొందడం దారుణం' అని కేటీఆర్ ధ్వజమెత్తారు.ఆ రూల్‌ను పోలీసులు అతిక్రమిస్తున్నారు..ఇది కేవలం 'పైశాచిక ఆనందం' పొందడమేనని కేటీఆర్ విమర్శించారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారు ఉంటున్న నివాసం వద్దే విచారించాలనే కనీస నిబంధనను పోలీసులు అతిక్రమిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ాూ్రా) మీద అవగాహన ఉందా? లేక ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మల్లా మారి ప్రతిపక్షాలను వేధించడమే పనిగా పెట్టుకున్నారా? అని ప్రశ్నించారు. చట్టం, న్యాయంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, అక్రమ కేసులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి చేస్తోన్న ప్రతి తప్పుడు పనిని ప్రజల ముందు పెడతామని, సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.సిట్ విచారణ పేరుతో ఉద్దేశపూర్వకంగా కేసీఆర్‌ను వేధిస్తున్నారంటూ రేపు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల నిరసన ప్రదర్శనలు చేయనున్నారు. రేపు రాష్ట్రమంతటా శాంతియుతంగా ఆందోళనలకు దిగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 12 వేలకుపైగా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేయాలని సూచించారు.నిరసనల్లో భాగంగా ప్రతి మున్సిపల్, నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీలు నిర్వహించనున్నాయి. నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు చేపట్టనున్నారు. ధర్నాలు, రాస్తారోకోల ద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేయనున్నారు. మాజీ మంత్రులు, సీనియర్ నేతలు, పార్టీ శ్రేణులు ఆందోళనల్లో పాల్గొనాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. నిరసనలు శాంతియుతంగా చేయాలని, పోలీసులతో ఘర్షణలు వద్దని సూచించారు.

# మహారాష్ట్ర డీసీఎంగా


## ప్రమాణస్వీకారం చేసిన సునేత్ర పవార్



**ముంబై:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత, రాజ్యసభ ఎంపీ, దివంగత అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా శనివారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. ముంబైలోని లోక్‌భవన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, మరో ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, మహాయుతి మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేతలు శరద్ పవార్, ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. సునేత్ర పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో రాష్ట్రంలో ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందారు. అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం పగ్గాలను సునేత్ర చేపట్టారు.శాసనసభాపక్ష నేతగా...దీనికి ముందు, శనివారం ఉదయం ఎన్‌సీపీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర పవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లెజిస్లేటివ్ బిల్డింగ్‌లో జరిగిన సమావేశంలో సునేత్ర పేరును ఎమ్మెల్యే దిలీప్ వాల్సే పాటిల్ ప్రతిపాదించగా, ఎన్‌సీపీ మంత్రి ఛగన్ భుజ్‌బల్ బలపచారు. అనంతరం ఏకగ్రీవంగా పార్టీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర ఎన్నికయ్యారు.సునేత్ర పవార్ డిప్యూటీ సీఎం పదవితో చేపట్టంతో అజిత్ పవార్ చేపట్టిన శాఖలను కూడా ఆమెకు అప్పగించనున్నారని తెలుస్తోంది. అయితే అజిత్ పవార్ చేతిలోని ఆర్థిక శాఖను మాత్రం ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తన వద్దే ఉంచుకోనున్నారని, దీనికి బదులుగా మరో శాఖను ఆమెకు అప్పగిస్తారని తెలుస్తోంది.ప్రధాని మోదీ అభినందనలుమహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సునేత్ర పవార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఈ బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, దివంగత అజిత్‌దాదా పవార్ కలలను సాకారం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తారనే నమ్మకం తనకుందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణను

# నిర్లక్ష్యం చేయొద్దు



**హైదరాబాద్, జనవరి 31 :** కేంద్ర ప్రభుత్వం రేపు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలంగాణను నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఉందన్నారు. తెలంగాణపై బడ్జెట్‌లో వివక్షత చూపిస్తే బీజేపీ ఎంపీలే బాధ్యత వహించాలని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రేపటి పౌర్ణమి తెలంగాణకు వెలుగులు తెస్తుందా..? , చీకటి ఇస్తుందా..? చూడాలని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రతిసారీ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణకు న్యాయం చేయాలి.కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకత ఉందన్నారు. రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి తెలంగాణ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ విషయంపై కేంద్రానికి, బీజేపీకి చివరిసారిగా గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర విద్యాసంస్థల స్థాపనకు మోదీ ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు తెలంగాణకి వస్తే తాము గౌరవంగా కలుస్తున్నామని ప్రస్తావించారు. పక్క రాష్ట్రాలకి నిధులు కేటాయిస్తే తాము తప్పు పట్టడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# మున్సిపల్ పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11న జరగబోయే ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది .ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల లో ప్రిసైడింగ్ అధికారులు ,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం అన్నారు. ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ రోజుకు ఒక రోజు ముందు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి ఉదయం 9 గంటలకే చేరుకొని పోలింగ్ నిర్వహణకు సంబంధించిన బ్యాలెట్ బాక్స్ , బ్యాలెట్ పేపర్లతో కూడిన ఇతర పోలింగ్ సామాగ్రిని సంబంధిత రిటర్నింగ్ అధికారి వద్ద సేకరించాలనీ ,చెక్ లిస్ట్ ఆధారంగా సరిచూసుకోవాలన్నారు. జోనల్ అధికారి పోలీస్ ఎస్కార్ట్ తోపాటు సంబంధిత పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలి పోలింగ్ కేంద్రంలో తగిన ఏర్పాట్లు చేసుకోవాలనీ,ఓటరు రహస్యంగా తన ఓటు నమోదు చేసే విధంగా గదిలో ఒక మూలన ఓటింగ్ కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేయాలన్నారు.

పోలింగ్ రోజున ఉదయం 6:30 కు పోలింగ్ ఏజెంట్లు సమక్షంలో బ్యాలెట్ బాక్స్ ను సీల్ చేసి ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభించాలనీ ,పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి తో పాటు ముగ్గురు పోలింగ్ అధికారులను నియమించడం జరుగుతుంది అని అన్నారు. ఓటర్లు తప్పనిసరిగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆమోదించిన ఏదైనా గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకు రావాలి అన్నారు .ఓటరు గుర్తింపు నిర్ధారించుకున్న వెంటనే రెండవ పోలింగ్ అధికారి ఆ ఓటర్ యొక్క ఎడమచేతు చూపుడు వేలుకు చెరగని సిరాతో మార్క్ చేయాలనీ, సాయంత్రం 5 గంటలకు పోలింగ్ పూర్తయిన వెంటనే పోలింగ్ ఏజెంట్లు సమక్షంలో బ్యాలెట్ బాక్స్ ను సీలు వేసీ బ్యాలెట్ బాక్స్ ను ఇతర పేపర్లన్నింటినీ సాధ్యమైనంత త్వరగా జోనల్ అధికారి ,పోలీస్ ఎస్కార్ట్ సమక్షంలో రిసెప్షన్ సెంటర్లో అందజేయాలన్నారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనకు లోబడి ఎన్నికల సిబ్బంది పనిచేయాలన్నారు .ఎన్నికల మాస్టర్ శిక్షకులు జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఎన్నికల విధులు ప్రిసైడింగ్ అధికారి నింపవలసిన ఫారాలపై అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం, ఆత్మగౌరవం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ..

**- మున్సిపల్ ఎన్నికలవేళ హస్తం పార్టీకి గట్టి ఎదురుదెబ్బ**
**- బీఆర్ఎస్ గూటికి కాంగ్రెస్ పార్టీ నాయకులు**




**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**
జిన్నారం మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, గడ్డపోతారం మున్సిపాలిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మరియు మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి,ఎమ్మెల్సీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరినవారు మాజీ ఉపసర్పంచులు నకీర్తి శ్రీనివాస్, నక్కిర్తి లక్ష్మయ్య, నాయకులు నకిర్తి వీరేష్, దప్పు లింగం,రాజముల్లా కరుణాకర్, మున్నూరు వీరేష్, నకీర్తి రామచందర్, నక్కిర్తి భాస్కర్, యద భాస్కర్, లక్ద్దారం, భాస్కర్, లింగయ్య, మూనూరీ వీరేష్ మరియు తదితరులు చేరారు.లి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అడ్రస్ గల్లంతవ్వడం ఖాయమని, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లోనే కాదు ఆ పార్టీ సొంత నాయకుల్లోనూ తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనలో ప్రజలకు చేసింది శూన్యమని ఇచ్చిన హామీలు నెరవేర్చలేక చేతులు ఎత్తేశారని విమర్శించారు. అందుకే అభివృద్ధిని కాంక్షించే కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. జిన్నారం మున్సిపాలిటీలో ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. పార్టీని నమ్ముకొని చేరిన వారికి సముచిత స్థానం గౌరవం ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జిన్నారం వెంకటేష్ గౌడ్, సర్పంచ్ జనార్ధన్ జిన్నారం మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్, ఎక్స్ ఉప సర్పంచ్ కృష్ణ, నకీర్తి రాజు,నాయకులు కుమార్ నర్సింగ్ రావు భీమ్ రావు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో కబడ్డీ పోటీలో ప్రథమ స్థానంలో రాయవరం యువతా.

**- యువకులకు క్రీడల్లో తర్ఫీదు, తగిన ప్రోత్సాహం ఇచ్చేందుకు కృషి..సర్పంచ్ రమేష్ గౌడ్**






**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/**
గజ్వేల్ నియోజకవర్గం కుకునూరు పల్లి మండలం లో సి ఎం కప్ క్రీడత్సవలలో భాగంగా రాయవరం గ్రామ యువకులు కబడ్డీ ఆటలో పాల్గొని మండలంలో ప్రథమ స్థానంలో నిలబడి ప్రథమ బహుమతి గెలుపొందారు. యువకులను రాయవరం గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్ వెనుకుండి ప్రోత్సహించారు. మరియు ఉద్యోగ రీత్యానే కాకుండా రాయవరం గ్రామ పంచాయతీ సెక్రెటరీ సంతోష్ యువకులకు సలహాలు సూచనలు ఇస్తూ క్రీడల్లో ప్రోత్సహించారు. అలాగే రాయవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగం వెంకటేష్, రంగా శంకర్ గౌడ్ యువకులకు నగదు ప్రోత్సాహం ఇచ్చి మరింత ఉత్సాహం కలిగించారు. రాయవరం గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ..యువకులకు క్రీడా లో ఉత్సాహం ఉన్నా వారికి ఆటలో మంచి తర్ఫీదు ఇప్పంచడానికి సహకరిస్తానని, రాయవరం గ్రామంలో క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి నా వంతు కృషి చేస్తాననీ తెలిపారు. అలాగే సి ఎం రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించి, గ్రామాలకు అవసరమైన నిధులు సమకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాజకీయ ప్రముఖులు, బి అర్ ఎస్ పార్టీ నాయకులు దేవునూరి రవీందర్,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

# జనాన్ని వీడి వనంలోకి వన దేవతల ప్రవేశం - ముగిసిన మేడారం జాతర



**మేడారం** మహాజాతర నాలుగో రోజు ముగిసింది. శనివారం గద్దెల వద్ద పూజల అనంతరం రాత్రి వనదేతవలు వన ప్రవేశం చేశారు. డప్పు, డోలు వాయిద్యాలతో పూజారులు వనదేవతలను గద్దెల నుంచి కన్నెపల్లి, చిలకలగూడ ప్రాంతాలకు తీసుకెళ్లారు. చిలుకలగుట్టకు సమ్మక్కను, కన్నెపల్లికి సారలమ్మను, పూనుగుండ్లకు (మహబూబాబాద్) పగిడిద్దరాజు తరలించారు. గద్దెల పరిసరాల్లో విద్యుత్ దీపాలు నిలిపివేసి పూజారులు వన ప్రవేశం చేయించారు. ఈ నేపథ్యంలో ఉదయం నుంచి భక్తులు లక్షలాదిగా తరలి వచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి పులకించారు. చివరిరోజు కావడంతో భక్తులతో మేడారం కిటకిటలాడుతోంది. ఈ నెల 28న వనం వీడి జనంలోకి వచ్చిన వనదేవతలు ఇవాళ మళ్లీ వారివారి స్థానాలకు చేరుకున్నారు. రేపు ఆదివారం కావడంతో మేడారంలో రేపు కూడా రద్దీ కొనసాగనుంది.తరలివచ్చిన లక్షలాది మంది భక్తులు : మేడారం ఇంకా భక్తులతో కిటికిటలాడింది. ఈ నాలుగు రోజుల మహా జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. జంపన్నవాగులో పుణ్య స్నానాలు ఆచరించి వన దేవతలకు నిలువెత్తు బంగారం సమర్పించుకున్నారు. సమ్మక్క సారలమ్మలకు చీర, సారె, ఒడిబియ్యం పోసి దేవతలను మనసారా కొలుచుకున్నారు. తోపులాటలు, క్యూలైన్లలోనే గంటల సేపు పడిగాపులు పడినా లెక్క చేయకుండా అమ్మవార్ల దర్శనాలు చేసుకున్నారు. క్యూలైన్ల వద్ద మరింత పటిష్టంగా బందోబస్తు నిర్వహిస్తే బాగుండేదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమైంది. మేడారంలో దర్శనాలు మాత్రం నిరాటంకంగా జరుగుతూనే ఉన్నాయి. సమ్మక్క సారలమ్మ వనప్రవేశం అనంతరం కూడా భక్తులు భారీగా తరలివచ్చి అమ్మలను దర్శించుకున్నారు.జనాన్ని వీడి వనంలోకి వన దేవతల ప్రవేశం – ముగిసిన మేడారం జాతర (జుుం)నానా అవస్థలు పడ్డ మహిళలు, వృద్ధులు : ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం జాతరకు వచ్చిన భక్తులు తిరుగు ప్రయాణంలో ఇక్కట్లను ఎదుర్కొన్నారు. తాడ్వాయి మండల కేంద్రం నుంచి గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామానికి 15 కి.మీ మేర బస్సుల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మేడారం ఆర్టీసీ బస్టాండ్?లో రాత్రి నుంచి సరైన సమయానికి బస్సులు రాకపోవడంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. రాత్రి నుంచి ఉదయం వరకు బస్సులు రాకపోవడంతో వృద్ధులు, చిన్నారులు, మహిళలు నానా అవస్థలు పడ్డామని వాపోయారు. చలికి వణుకుతూ నిద్రించాల్సిన పరిస్థితి తలెత్తిందని అన్నారు. 5 లక్షలకు పైగా భక్తులు మేడారం ఆర్టీసీ బస్టాండ్?లో మంచి నీళ్ల లేకపోవడంతో ఇబ్బందులు పడ్డామన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి

**- ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ కోఆర్డినేటర్**
**- మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి**





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**
రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి సూచించారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని సిజిఆర్ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శశిధర్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రాధాన్యతను వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజలతో నేరుగా మమేకమయ్యే అవకాశం కల్పిస్తాయని, పార్టీ బలాన్ని ప్రతి వార్డులో స్పష్టంగా చూపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రజా సమస్యలను గుర్తించి వాటిపై పార్టీ విధానాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు.గత రెండు సంవత్సరా లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ప్రజలు మున్సిపల్ పాలనపై అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో మున్సిపాలిటీలలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేస్తూ, మళ్లీ అదే అభివృద్ధి దిశకు బీఆర్ఎస్ అవసరమని స్పష్టంగా చెప్పాలని పార్టీ శ్రేణులకు సూచించారు.పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పని చేసి ప్రతి వార్డులో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. వ్యక్తిగత అభిప్రాయాలు పక్కనబెట్టి పార్టీ విజయం కోసం కృషి చేయాలని, ప్రజల్లో పార్టీపై నమ్మకం మరింత బలపడేలా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో గుమ్మడిదల మున్సిపాలిటీ కోఆర్డినేటర్ మాణిక్యం, తొంట అంజయ్య మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, సీనియర్ నాయకులు, , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కక్షతోనే కేసీఆర్‌కు నోటీసులు సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్ నేత ఫైర్



**సిద్దిపేట, జనవరి 31:** ఫోన్ ట్యాపింగ్ పేరుతో గత రెండేళ్లుగా బీఆర్ఎస్ పార్టీపై వేధింపులు కొనసాగుతున్నాయని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసలు సమస్యలను పక్కనపెట్టి ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు 'అలీబాబా 40 దొంగలు', 'దండుపాళ్యం ముఠా' తరహాలో అనేక కుంభకోణాలకు పాల్పడుతున్నారని చెప్పారు. బొగ్గు స్కామ్, 9 వేల ఎకరాల భూమి స్కామ్ తదితర అవకతవకలు జరుగుతున్నాయని, వాటి నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే రేవంత్ రెడ్డి ఈ నాటకాలు ఆడుతున్నారని ఆయన ఆరోపించారు.ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కడానికి సిట్ పేరిట కుట్రలు జరుగుతున్నాయని ప్రవీణ్ కుమార్ అన్నారు. రాజకీయ నాయకులకు ట్యాపింగ్‌తో ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. ఏ ముఖ్యమంత్రి కూడా నేరుగా ట్యాపింగ్ చేయమని చెప్పరని తెలిపారు. విచారణ జరుగుతున్న క్రమంలో వ్యక్తిగత హననం చేసేలా మీడియాకు లీకులు ఇస్తున్నారని, మహానేత కేసీఆర్‌ను వేధించడం అప్రజాస్వామికమని ఆయన అన్నారు. 14 ఏళ్ల పోరాటం చేసి తెలంగాణ తేవడమే కేసీఆర్ చేసిన నేరమా అని ప్రశ్నించారు. కక్షతోనే కేసీఆర్‌కు నోటీసులు ఇస్తూ వేధిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. హరీశ్ రావు ఎన్నికల అఫిడవిట్‌లో సిద్ధిపేట అడ్రస్ ఇచ్చినా హైదరాబాద్ ఇంటికి నోటీసు ఇచ్చారని, కేసీఆర్‌కు మాత్రం హైదరాబాద్‌లోనే ఇచ్చారని తెలిపారు. రేవంత్ రెడ్డి అడ్రస్ కొడంగల్ అయినా గతంలో అధికారులు హైదరాబాద్‌లో నోటీసులు ఇచ్చారని.. కేసీఆర్‌పై మాత్రం వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్‌కు తెలంగాణ ప్రజలు తప్పకుండా శిక్ష వేస్తారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# పురపోరులో రియల్ గురి - చైర్మన్ పదవులపై కన్ను




**వికారాబాద్ :** పురపాలిక ఎన్నికలు సమీపించిన వేళ వికారాబాద్ జిల్లాలో రాజ కీయ వాతావరణం వేడెక్కుతోంది. ఈ ఎన్నికల్లో రాజకీయ పార్టీ లకే కాకుండా స్థిరాస్తి (రియల్ ఎస్టేట్) వ్యాపారుల పాత్ర మరి ంత కీలకంగా మారిందని తెలుస్తోంది. తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్ పురపాలికల్లో మొత్తం వందకు పైగా వార్డులు ఉండగా, వాటిలో 30 నుంచి 40 వార్డుల్లో స్థిరాస్తి వ్యాపారుల ప్రభావం స్పష్టంగా కనిపించనుంది. నేరుగా బరిలోకి దిగడం, లేదా అనుచరులను రంగంలోకి దించడం ద్వారా ఎన్నికల ఫలితాలను తమకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం.చైర్మన్ పదవులపై కన్ను : ఎన్నిక ల్లో నేరుగా పోటీ చేసి గెలవకపోయినా, రిజర్వేషన్ విధానం ప్రకారం చైర్మన్ పదవులు దక్కించుకోవచ్చన్న లెక్కలతో చాలామ ంది వ్యాపారులు ముందడుగు వేస్తున్నారు. వార్డుల ఫలితాల ఆధారంగా బలమైన కౌన్సిలర్ల మద్దతు సాధిస్తే, తర్వాత చైర్మన్ ఎన్నికలో కీలక పాత్ర పోషించవచ్చున్నది వారి వ్యూహం. అందుకే ఇప్పటి నుంచే అన్ని విధాలా సిద్ధమవుతూ రాజకీయ సమీకర ణాలను తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు.తాండూరులో హడావుడి : తాండూరులో ఒక ప్రముఖ స్థిరాస్తి వ్యాపారి ఎన్నికల గోదాలోకి దిగకముందే తన వ్యూహాన్ని అమలు చేశారు. పోటీ చేయనున్న వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి, స్థానిక సమస్యలపై చర్చించారు. ఓటు బ్యాంకు ఉన్న నాయకు లను గుర్తించి వారికి తాయిలాలు ముట్టజెప్పినట్లు ప్రచారం సాగుతోంది. ఇదే పట్టణంలో ప్రధాన పార్టీ అభ్యర్థికి దీటుగా మరో పార్టీ నుంచి స్థిరాస్తి వ్యాపారి బరిలోకి దిగుతున్నారని సమాచారం. దీంతో తాండూరులో పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారింది.వికారాబాద్‌లో ఖర్చుల భారం : వికారాబాద్ పట్టణంలో కొన్ని వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చులను స్థిరాస్తి వ్యాపారులు భరిస్తున్నారన్న ప్రచారం జోరుగా వినిపిస్తోంది. ప్రచారం, సభలు, వాహనాలు, కార్యకర్తల నిర్వహణ వంటి అంశాలకు భారీగా ఖర్చు అవుతుండటంతో అభ్యర్థులు వ్యాపారులపై ఆధారపడాల్సి వస్తోంది. దీని ద్వారా వ్యాపారులు భవిష్యత్తులో పురపాలిక నిర్ణయాల్లో తమ మాట చెల్లుబాటు అయ్యేలా చేసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.కొడంగల్, పరిగిల్లోనూ అదే దృశ్యం : కొడంగల్, పరిగి పురపాలికల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. కొన్నిచోట్ల వ్యాపారులు స్వయంగా పోటీ చేస్తుండగా, మరికొన్నిచోట్ల అనుచరులను బరిలోకి దింపుతున్నారు. స్థానిక రాజకీయ నాయకులతో పొత్తులు పెట్టుకుని, గెలుపు కోసం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఈ పరిణామాలు పురపాలిక రాజకీయాలపై స్థిరాస్తి రంగం ఎంత ప్రభావం చూపుతోందో సూచిస్తున్నాయి.హైదరాబాద్‌తో బలమైన అనుసంధానం : వికారాబాద్ జిల్లా పురపాలికలకు హైదరాబాద్‌తో ఉన్న అనుసంధానం స్థిరాస్తి వ్యాపారుల రాజకీయ ఆసక్తికి ప్రధాన కారణంగా మారింది. హైదరాబాద్ నుంచి 78 నుంచి 119 కిలోమీటర్ల దూరంలోనే ఈ పట్టణాలు ఉన్నాయి. రాజధాని పరిసరాల్లో ఎకరం భూమి ధర రూ.100 కోట్లకు పైగా పలుకుతుండగా, ఈ పురపాలికల సమీపంలోని భూములు రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు మాత్రమే ఉన్నాయి. ఈ ధరల తేడానే పెట్టుబడిదారులను ఇక్కడికి ఆకర్షిస్తోంది. హైదరాబాద్ వ్యాపారులు స్థానికులతో కలిసి భూములు కొనుగోలు చేసి, వెంచర్లు అభివృద్ధి చేసి భారీ లాభాలు పొందుతున్నారు.అనుచరుల గెలుపే లక్ష్యం : కొందరు స్థిరాస్తి వ్యాపారులు నేరుగా ఎన్నికల్లో పోటీ చేయకుండా, వెనకుండి తంతు నడుపుతున్నారు. తమకు నమ్మకమైన అనుచరులను బరిలోకి దింపి, అవసరమైన ఆర్థిక వనరులను సమకూరుస్తున్నారు. అనుచరులు గెలిచిన తర్వాత కీలక సందర్భాల్లో చైర్మన్ అభ్యర్థికి మద్దతు ఇచ్చి, భవిష్యత్తులో పురపాలిక ద్వారా లాభాలు పొందాలన్నది వారి ఆలోచన.రాజకీయాలపై వ్యాపార ముద్ర : మొత్తంగా చూస్తే, వికారాబాద్ జిల్లా పురపాలిక ఎన్నికల్లో స్థిరాస్తి వ్యాపారుల ప్రభావం ఈసారి మరింత పెరిగింది. రాజకీయాలు, వ్యాపారం ఒకదానితో ఒకటి ముడిపడుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా, భవిష్యత్తులో పురపాలికల పాలనపై స్థిరాస్తి రంగం ఎంత ప్రభావం చూపుతుందన్నది మాత్రం ఆసక్తికరంగా మారింది.

# నిరూపిస్తే రాజీనామా చేస్తా: ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 31:** కరీంనగర్ నగర పోలీస్ కమిషనర్ మత మార్పిడి చేస్తున్నారంటూ తాను వ్యాఖ్యలు చేయలేదని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలను నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఐపీఎస్ అసోసియేషన్ చేసిన ఈ ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఈ వ్యాఖ్యలు చేసినట్లు నిరూపిస్తే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఆయన పేర్కొన్నారు. అంతేకాదు శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొంటానని ప్రకటించారు. లేకుంటే ఐపీఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు తనకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణలు చెప్పకుంటే ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేస్తానంటూ ఐపీఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులకు సవాల్ చేశారు. ఈ మేరకు శనివారం హుజూరాబాద్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వీడియో విడుదల చేశారు.ఇంతకీ ఏం జరిగిందంటే.కరీంనగర్ జిల్లాలోని వీణవంకలో మినీ మేడారం జాతర జరిగింది. ఈ సమ్మక్క జాతరకు శుక్రవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన కుటుంబంతో కలిసి భారీ కాన్వాయితో బయలుదేరారు. ఆయన కాన్వాయిని పోలీసులు అడ్డుకున్నారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కేవలం నాలుగు వాహనాల్లోనే జాతరకు వెళ్లాలని ఆయనకు పోలీసులు సూచించారు. దీంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి రహదారిపై బైఠాయించి.. ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్‌పై ఆయన వ్యాఖ్యలు చేశారు. దీంతో పాటు తమ విధులకు సైతం అటంకం కలిగించారని పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.ఇక పాడి కౌశిక్ రెడ్డిని పరిమిత వాహనాల్లో వీణవంక సమ్మక్క జాతరకు అనుమతించారు. అక్కడ సైతం పాడి కౌశిక్ రెడ్డి కొబ్బరికాయ కొట్టేందుకు ప్రయత్నించారు. అయితే ఆ ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకుని.. అక్కడి నుంచి ఆయన్ను పంపించేశారు. దీంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహారశైలిపై విమర్శలు వెల్లువెత్తాయి. అనంతరం తాను చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్పందించారు. ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొంటున్నట్లు ప్రకటించిన విషయం విదితమే.

# హైదరాబాద్ నడిబొడ్డున కాల్పుల కలకలం సంచలన విషయాలు బయటపెట్టిన సీపీ సజ్జనార్




**హైదరాబాద్ :** మహానగరం నడిబొడ్డున జరిగిన కాల్పుల ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ఘటనపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక వివరాలు వెల్లడించారు. ఈ ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించినట్లు తెలిపారు. కాల్పుల కేసులో హత్యాయత్నంతో పాటు రాబరీ కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) 109, 309 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా దర్యాప్తు చేపట్టినట్లు స్పష్టం చేశారు.కాల్పుల అనంతరం నిందితులు కాల్పులు జరిపి చాదర్‌ఘాట్ మీదుగా నింబోలి అడ్డ--కాచిగూడ వైపు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడ బట్టలు మార్చుకున్న అనంతరం కాలినడకన కాచిగూడ క్రాస్ రోడ్ వరకు వెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజ్‌ల ద్వారా ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ కేసుకు సంబంధించి అనేక సీసీటీవీ దృశ్యాలను సేకరించి సవివరంగా పరిశీలిస్తున్నట్లు సజ్జన్నార్ తెలిపారు. దర్యాప్తులో భాగంగా టెక్నికల్ ఆధారాలను కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇతర పోలీస్ కమిషనరేట్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిందితుల కదలికలపై సమాచారం సేకరిస్తున్నామని వెల్లడించారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని హైదరాబాద్ సీపీ ధీమా వ్యక్తం చేశారు.నగర ప్రజల భద్రతే హైదరాబాద్ పోలీసుల ప్రధాన బాధ్యత అని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ కాల్పుల కేసుకు సంబంధించి నిందితులపై ఏవైనా సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు తెలియజేయాలని హైదరాబాద్ వాసులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన నేపథ్యంలో నగరంలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసినట్లు పోలీసులు తెలిపారు. ముఖ్య ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెంచినట్లు వెల్లడించారు. చెక్‌పోస్టుల ద్వారా వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నగరంలో శాంతిభద్రతలు భంగం కలగకు ండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పోలీసులు స్పష్టం చేశారు..

# పేషెంట్ల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే మనకు ముఖ్యం

**హైదరాబాద్ :** దశాబ్దాలుగా ఆంకాలజీ రంగానికి అనేక సేవలందిస్తున్న ప్రము ఖ ఆంకాలజిస్ట్ నోరి దత్తాత్రేయుడిని ఇండియాలోనే అత్యున్నత పౌర పురస్కారం 'పద్మభూషణ్' వరించిన సందర్భంగా సింధు హాస్పిటల్స్ ఘనంగా సత్కరించింది. హైదరాబాద్‌లోని సింధు హాస్పిటల్స్ ఆవరణలో శనివారం (జనవరి 31న) కన్నుల పండువగా జరిగిన ఓ కార్యక్రమంలో డాక్టర్ నోరి సుదీర్ఘకా లంగా చేసిన సేవలను సింధు హాస్పిటల్స్‌లోని డాక్టర్లు, పరిశోధ కులు పలువురు వైద్యప్రముఖులు ఆయనను ప్రస్తుతించారు. భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆంకాలజీ రంగంలో చోటు చేసుకున్న పురోగతిని బాధితులకు అందేలా విశేష కృషి చేశారంటూ ప్రశంసించారు.మూడు దశాబ్దాలుగా ఆయనతో ఆత్మీయబంధం ఉంది : ఈ సందర్భంగా సింధు హాస్పిటల్స్ ఛైర్మన్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని వరించిన పద్మభూషణ్ పురస్కారం మొత్తం వైద్యరంగానికీ, భారతదేశంలోని డాక్టర్లందరికీ దక్కిన అరుదైన గౌరవమ'ని తెలిపారు. ఆ అద్భుతమైన వ్యక్తి తమతో కలిసి పనిచేస్తుండటం తమకూ, తమ కంపెనీకి గర్వకారణమని పేర్కొన్నారు. డాక్టర్ నోరితో తనకు మూడు దశాబ్దాలకు పైబడిన ఆత్మీయబంధం ఉందని, దాదాపు 30 ఏళ్ల కిందట తాను తమ హెటెరో సంస్థను యూఎస్‌లో ప్రారంభించాలనుకున్న నాటి నుంచి తమ స్నేహబంధం అప్రతిహతంగా కొనసాగుతోందంటూ ఈ సందర్భంగా తమ అనుబంధాన్ని డాక్టర్ పార్థసారథి గుర్తు చేసుకున్నారు. డాక్టర్ నోరి దత్తాత్రేయుడు తమ సింధు హాస్పిటల్స్‌కు ప్రధాన సలహాదారుగా పనిచేయడం తమకెంతో గర్వకారణమంటూ ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.డాక్టర్ నోరి హెచ్‌ఆర్‌డీ బ్రాకీథెరపీలో ఆద్యులు : ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరు పొందిన 'హెచ్‌ఆర్‌డీ బ్రాకీథెరపీ' అంటే హై డోస్--రేట్ బ్రాకీథెరపీ సర్జరీలో డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ఆద్యులు.గర్భాశయ ముఖద్వార (సర్విక్స్) కేన్సర్, మూత్రవిసర్జక వ్యవస్థ (యూరినరీ సిస్టమ్), ఛాతీ, తల--మెడ ప్రాంతాల్లో వచ్చే అనేక రకాల కేన్సర్లకు ఈ శస్త్రచికిత్స ద్వారా ఎంతో ప్రభావంతమైన మంచి చికిత్స ప్రక్రియ ఇది.సిబ్బందిపై నోరి ప్రశంసలు

# మేడారం జాతర ఎంతగానో మారింది

**రోడ్ల వెడల్పుతో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగాయి**

**- ఈ సారి జాతరలో చైల్డ్ ట్రాక్ మేనేజ్‌మెంట్ సిస్టంతో సత్ఫలితాలు**

**- డీజీపీ శివధర్‌రెడ్డి.. తల్లులకు మొక్కులు**




**మేడారం(ములుగు):** అదివాసీల సహకారం తో పోలీసులు జాతరలో ఉత్సాహంగా విధులు నిర్వహించారని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. వనదేవతలను దర్శించుకున్న డీజీపీ.. కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించిన సీసీ పుటేజీల్లో జాతరలో భక్తుల రద్దీ, జాతరకు వచ్చే దారుల్లో ఉన్న ట్రాఫిక్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే జాతరలో పిల్లలు, వృద్ధులు తప్పిపోతే అచూకీ తెలుసుకోవడానికి గత జాతరల్లో జాప్యం జరిగేదని,కానీ ఈ జాతరలో కొత్తగా చైల్డ్ ట్రాక్ మేనేజ్‌మెంట్ సిస్టం అనే కొత్త పద్ధతికి శ్రీకారం చుట్టి పిల్లలు, వృద్ధుల చేతులకు హ్యాండ్ బ్యాండ్ పెట్టడం ద్వారా క్యూఆర్ కోడ్ ద్వారా తప్పిపోయిన పిల్లలు, వృద్ధులను కనుక్కోవడం సులువ గా మారిందన్నారు తద్వారా బాధితులతో పాటు పోలీస్‌శాఖకు సంతృప్తిని కల్గించం దన్నారు. పోలీస్‌శాఖలో విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ట్రెయినీ ఐపీఎస్, డీఎస్పీలు పని నేర్చుకునేందుకు జాతరలో విధులు కేటాయించామన్నారు. తాను ట్రైనీ ఐపీఎస్‌గా ఉన్నప్పుడు మేడారం వచ్చానని, అప్పటికీ ఇప్పటికీ జాతరలో చాలా మార్పులు వచ్చా యన్నారు. జాతరకు వచ్చే అన్ని మార్గాల్లో రోడ్లను వెడల్పు చేసి, ట్రాఫిక్ జామ్ అయితే పక్క నుంచి పోయేందుకు ప్రత్యా మ్నాయ మార్గాలు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ జామ్‌కు అస్కారం లేకుండా పోయిందన్నారు. డ్రోన్ లను ఏర్పాటు చేయడం ద్వారా జాతరలో ప్రతీ మూలకు జరుగుతున్న కార్యకలాపాల ను పరిశీలించేందుకు అనువుగా మారిందన్నారు. డీజీపీ వెంట మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, వరంగల్, రామగుండం పోలీస్ కమిషనర్లు సన్‌ప్రీత్ సింగ్, అంబర్ కిషోర్ ఝా తదితరులు పాల్గొన్నారు

# ఘోరం ప్రియుడి భార్యను చంపేసిన ప్రియురాలు.




**నల్లగొండ, జనవరి 31:** జిల్లాలోని నాంపల్లి మండలం కేతేపల్లిలో దారుణం జరిగింది. ఓ మహిళ తన ప్రియుడి భార్యపై పెట్రోల్ పోసి నిప్పటించింది. నగేష్ భార్య మమత (25)ను వంపు సుజాత అనే మహిళ కిరాతకంగా హతమార్చింది. ఈ ఘటనలో ఆరు నెలల బాబుకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. కేతేపల్లి గ్రామానికి చెందిన కుందేళ్ల నగేష్‌కు అదే గ్రామానికి చెందిన సుజాతతో వివాహేతర సంబంధం ఉంది. ఈ క్రమంలో నగేష్ భార్య మమతను సుజాత నిర్దాక్షిణ్యంగా చంపేసింది. మమతపై పెట్రోల్ పోసి నిప్పంటించింది. మంటలకు తాళలేక మమత వీధిలోకి పరిగెత్తింది.చివరకు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించింది. ఈ ఘటనలో మమత చంటి బిడ్డకు కూడా మంటలు అంటుకుని.. తీవ్ర గాయాలయ్యాయి. బాబును వెంటనే చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# బడ్జెట్‌లో తెలంగాణకు ఈ సారైనా ఊరట కలుగుతుందా




**హైదరాబాద్ :** రాష్ట్ర విభజన జరిగి పదేండ్లు దాటింది. తెలంగాణకు రావాల్సిన కీలక నిధులు, ప్రాజెక్టులు, అనుమతులు ఇంకా కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే నిలిచిపోయాయి. దాదాపు 12 విభాగాలకు సంబంధించి 47 అంశాలు కేంద్రం వద్ద పెండింగ్?లో ఉన్నాయి. దీంతో బడ్జెట్‌పై రాష్ట్ర ప్రభుత్వం అనేక ఆశలు పెట్టుకుంది. హైదరాబాద్ చుట్టూ సుమారు 350 కి.మీ రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అనుమతులతో పాటు రూ.34,367 కోట్లు కేంద్రం నుంచి ఆర్థిక సహాయం కోరింది. ఓఆర్?ఆర్? నుంచి ఆర్ఆర్ఆర్ "రేడియల్ రోడ్ల కోసం రూ.45,000 కోట్లు అవసరమవుతుంది. నుంచి కలుపుతూ కొత్తగా 10 రేడియల్ రోడ్ల అభివృద్ధి ప్రతిపాదలను సీఎం ఇప్పటికే కేంద్రానికి సమర్పించారు. వీటికి రూ.45,000 కోట్ల నిధుల మంజూరు కోరింది.హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణహైదరాబాద్ మెట్రో ఫేజ్--2 కోసం రూ.44,028 కోట్లు కోరింది. హైదరాబాద్ మెట్రో విస్తరణలో భాగంగా మెట్రో రైలు ఫేజ్--2 ప్రాజెక్టు కోసం ఫేజ్ 2ఏ, ఫేజ్ 2బీ ప్రతిపాదనలు కేంద్రం వద్ద పెండింగ్లో ఉన్నాయి.గోదావరి--మూసీ అనుసంధానన్ని గోదావరి నుంచి మూసీకి నీటిని మళ్లించే లింక్ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రూ.6,000 కోట్ల ఆర్థిక సాయం కోరింది వరంగల్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ (ఖ+ఐ) ప్రాజెక్టుకు కేంద్ర నిధులుహైదరాబాద్ సమగ్ర మురుగు నీటి మాస్టర్ ప్లాన్ (ఆవీ=ఖ 2.0 / స్పెషల్ ప్రాజెక్ట్)బందర్ పోర్ట్ -- హైదరాబాద్ డ్రై పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ హైవే -- రూ.17,000 కోట్లు"బందర్ పోర్ట్" నుంచి హైదరాబాద్ సమీప డ్రై పోర్ట్ వరకు కొత్త గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణ ప్రతిపాదనలకు ఆమోదం. దాదాపు రూ.17 వేల కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టాలని కోరింది.విమానాశ్రయాల అభివృద్ధిఆదిలాబాద్, కొత్తగూడెం, బసంత్ నగర్ విమానాశ్రయాలు, ఇటీవలే వరంగల్ మామునూర్ ఎయిర్? పోర్ట్ లకు ఆమోదం తెలిపింది.రైల్వే కనెక్టివిటీ -- కొత్త తెలంగాణలో 8 కొత్త రైల్వే లైన్ల ప్రతిపాదనలు కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్నాయి

వికారాబాద్--కృష్ణ కొత్త రైలు మార్గం, కల్వకుర్తి--మాచర్ల రైలు లైన్, గద్వాల్--డోర్నకల్ రైలు మార్గం కాచిగూడ--జగ్గయ్యపేట రైలు మార్గం, పటాన్‌చెరు--ఆదిలాబాద్ రైలు లైన్, బోధన్--లాతూర్ రోడ్ లైన్, అక్కన్నపేట బైపాస్ రైలు లైన్, పాండురంగాపురం--భద్రాచలం రోడ్ లైన

# ఐపీఎస్ వసుంధర యాదవ్.. మేడారం జాతరలో ట్రెండింగ్



**మేడారం** మహా జాతర ఇవాళ్టితో ముగుస్తుంది. వనం వీడి జనం మధ్యకు వచ్చిన వనదేవతలు మూడు రోజుల పాటు భక్తుల పూజలందుకున్నారు. తిరిగి ఈ రాత్రి వనప్రవేశంతో మేడారం మహా జాతర పరిసమాప్తం కానుంది. ఇక మేడారంలో భక్తుల రదీ కొనసాగుతోంది. తెలంగాణ కుంభమేళా అని, ఆసియాలోకెల్లా అతి పెద్ద గిరిజన జాతర అని, ఇసకేస్తే రాలనంత జనసంద్రం అని.. ఈ ఉపమానాలన్నీ ఇన్నాళ్లూ చెప్పుకోవడం వినడం వరకే. ఇప్పుడవి రియాలిటీలో కనిపిస్తున్నాయి. రెండుకళ్లూ చాలనంత దివ్యంగా ఉంది మేడారం గద్దెల ప్రాంగణం.కాగా ఈసారి మేడారం జాతరలో లేడీ ఐపీఎస్ ఆఫీసర్ వసుంధర యాదవ్ తన డ్యాన్స్‌తో నెట్టింట వైరల్‌గా మారారు. గిరిజన డాన్స్‌తో నెటిజన్ల మనసులు గెలుచుకున్నారు. మినిస్టర్ సీతక్క, ములుగు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అక్కడ ఉన్న మిగతా సిబ్బందితో ఆమె చేసిన డ్యాన్స్ ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది. ఎంతో కష్టపడితే కానీ సివిల్స్ ర్యాంక్ రాదు. అదీ ఐపీఎస్ దక్కాలంటే ఎంతో పట్టుదల, క్రమశిక్షణ అవసరం. గొప్పగా చదివి, కఠోర శిక్షణ దాటి.. బాధ్యతతో తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్న ఈ లేడీ ఆఫీసర్ గురించి.. కొందరు మేడారం మోనాలిసా.. కాస్త దిగజారి కామెంట్స్ చేస్తున్నారు. అలాంటివారు హద్దుల్లో ఉంటే మంచిది.

## దర్శి మున్సిపల్ కమిషనర్ ఇంట్లో ఏసీబీ సోదాలు.అక్రమాస్తులపై ఆరా



**ప్రకాశం, జనవరి 31:** ప్రకాశం జిల్లా దర్శి మున్సిపల్ కమిషనర్ యాదల మహేశ్వర రావు ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున 4 గంటల నుంచి ఏసీబీ సోదాలు చేపట్టింది. దర్శి, నరసరావుపేటలోని మహేశ్వర రావు ఇళ్లలో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. అలాగే ఆయన బంధువులు, స్నేహితుల నివాసాల్లోనూ సోదాలు చేపట్టారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడగట్టుకున్నారని మున్సిపల్ కమిషనర్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే సోదాలు కొనసాగుతున్నాయి.దర్శి, నరసరావుపేట, గుంటూరు, వినుకొండ, సత్తెనపల్లి ప్రాంతాల్లో ఆరు ప్రత్యేక బృందాలతో ఏకకాలంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు ఏసీబీ అధికారులు. ఈ సోదాల్లో పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మహేశ్వర రావు ఎంత మొత్తంలో అక్రమార్జన చేశారన్న వివరాలను ఏసీబీ అధికారులు నేడు సాయంత్రం వెలువరించే అవకాశముంది.

## వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబుపై దాడికి యత్నం



**అమరావతి :** వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు పై శనివారం టీడీపీ శ్రేణులు దాడికి యత్నించారు. కర్రలు,రాడ్లతో గుంటూరు రోడ్లపై హంగామా సృష్టించారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిపారని చేసిన ఆరోపణపై విచారణ జరిపిన సీబీఐ అలాంటిదేమీ లేదని తేల్చి చెప్పింది. దీంతో తిరుమల లడ్డూపై చేసిన ఆరోపణలు ఖండిస్తూ వైసీపీ శనివారం రాష్ట్రవ్యాప్తంగా వేంకటేశ్వరస్వామి ఆలయాల వద్ద పాప ప్రక్షాళన కార్యక్రమాన్ని నిర్వహించింది . ఈ కార్యక్రమానికి అంబటి రాంబాబు గుంటూరులోని గోరంట్లకు కారులో వెళ్తుండగా మార్గ మధ్యలో టీడీపీ శ్రేణులు అడ్డుకున్నారు. ఒకరిద్దరూ టీడీపీ శ్రేణులు కారుపై చేతితో బాదారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినా దాడి యత్నాన్ని ఆపలేకపోయారు. చివరకు పోలీసు బందోబస్తు మధ్య అంబటిని అక్కడి నుంచి బలవంతంగా పంపించి వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మూకలు రాష్ట్రంలో అరచకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉందా అంటూ ప్రశ్నించారు. పక్కా ప్రణాళిక ప్రకారమే తనపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు కర్రలు రాడ్లు పట్టుకుని తిరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

## ఏపీ అంతటా వైసీపీ ఆధ్వర్యంలో పాప ప్రక్షాళన పూజలు



**అమరావతి :** తిరుమల లడ్డూ లో జంతువుల కొవ్వు కలిసిందంటూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిన తప్పుడు ఆరోపణలపై వైసీపీ శనివారం పాప ప్రక్షాళన పూజలు నిర్వహించింది. రాష్ట్రవ్యాప్తంగా వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించింది .ఎన్టీఆర్ జిల్లాలో వైసీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కూటమి నేతలు హిందువుల మనోభావాలతో ఆటలు ఆడుకున్నారని ఆరోపించారు. జంతువుల కొవ్వు కలపలేదని సీబీఐ కూడా తేల్చి చెప్పిందని అన్నారు. రాష్ట్ర ప్రజలకు సీఎం, డిప్యూటీ సీఎం , మంత్రులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నం సీతమ్మధార వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, మాజీ మేయర్ హరి వెంకట కుమారి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. తిరుపతి లడ్డూపై తప్పుడు ప్రచారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమికి మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నారు.

## ఆ ప్రభుత్వ అధికారి నియామకం చెల్లదు.




**అమరావతి, జనవరి 31:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రభుత్వ అధికారి నియామకంపై సంచలన ఆదేశాలు జారీ చేసింది. ఏపీ ప్రభుత్వ గతేడాది ఆగస్టు 6న పశుసంవర్ధకశాఖ డైరెక్టర్‌గా డాక్టర్ టి దామోదరనాయుడిని పునర్ నియమించింది. అయితే ఏపీ ప్రభుత్వం దామోదరనాయుడి నియామకంపై జారీ చేసిన ఉత్తర్వుల్ని హైకోర్టు రద్దు చేసింది. ఈ నియామకం నిబంధనలకు విరుద్ధమంటూ తీర్పు ఇచ్చారు. దామోదర్‌నాయుడు పశుసంవర్ధకశాఖ డైరెక్టర్‌గా పదవీ విరమణ చేసిన సంగతి తెలిసిందే. కానీ ఏపీ ప్రభుత్వం పదవీ విరమణ చేసిన దామోదరనాయుడిని మళ్లీ అదే పోస్టులు నియమించింది. గతేడాది 6న ప్రభుత్వం జీవో నంబర్ 285ను జారీ చేసింది.దామోదరనాయుడి నియామకంపై ఏపీ హైకోర్టు పిటిషన్‌లు దాఖలయ్యాయి. ఈ నియామకాన్ని రద్దు చేయాలని ఏపీ పశుసంవర్ధక ఆఫీసర్స్ సర్వీసు అసోసియేషన్, ఏపీ పశు సంవర్ధక గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం, ఏపీ పశువైద్యుల అసిస్టెంట్ సర్జెన్స్ సర్వీసు అసోసియేషన్ అధ్యక్షులతో పాటుగా పశుసంవర్ధకశాఖ అదనపు డైరెక్టర్ కోరారు. పిటిషనర్ల తరఫున ఇద్దరు లాయర్లు వాదనలు వినిపించారు. ఏపీ ప్రభుత్వం దామోదరనాయుడిని పశుసంవర్ధకశాఖ డైరెక్టర్‌గా నియమించడం సరికాదని కోర్టులో వాదించారు. ఆయన నియామకంతో సీనియార్టీ ప్రకారం డైరెక్టర్ పోస్టుకు అర్హత ఉన్న అధికారులకు అన్యాయం జరుగుతుంది అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆయనకు ఆ పోస్టు ఇచ్చారని కోర్టుకు తెలిపారు. ఈ వాదనల్ని విన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.విజయ్.. తీర్పును మాత్రం రిజర్వు చేశారు. తాజాగా పశు సంవర్ధకశాఖ డైరెక్టర్‌గా డాక్టర్ టి దామోదరనాయుడిని పునర్ నియామకాన్ని రద్దు చేస్తూ తీర్పును వెల్లడించారు.దామోదరనాయుడు గతేడాది జులై నెలలో పదవీ విరమణ చేశారు. అయితే ఆ వెంటనే ఆగస్టు 6న.. ఏపీ ప్రభుత్వం ఆయన్ను తిరిగి అదే పోస్టులు నియమించింది. ఏడాది పాటూ ఉత్తర్వులు ఇచ్చే వరకు ఆయన పశుసంవర్ధకశాఖ డైరెక్టర్‌గా కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే దామోదరనాయుడు పునర్ నియామకాన్ని సర్వీస్ పొడిగింపుగా గుర్తించమని.. ఉపాధి కల్పన కోసం చేపట్టే కొత్త నియామకంగా పరిగణిస్తామని ప్రభుత్వం తెలిపింది.

## అంబటిపై జగన్ వెంటనే చర్యలు తీసుకోవాలి: వర్ల రామయ్య

**అమరావతి:** వైసీపీ నేత అంబటి రాంబాబుపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీ.. రాజకీయ పార్టీనా? లేక రౌడీల పార్టీనా? అంటూ ప్రశ్నలు సంధించారు. అంబటి రాంబాబు వ్యవహారం హద్దులు దాటిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబుపై అంబటి ఉపయోగించిన భాష.. సభ్య సమాజం తలదించుకునేలా ఉందని, అతడికి సంస్కారం లేదనడానికి ఇది నిదర్శనమని విమర్శించారు.ప్రజలకు ఇప్పటికే అంబటి ప్రవర్తన గురించి తెలుసని.. కానీ ఇంత అప్రాచ్యుడని రాష్ట్ర ప్రజలకు తెలియదన్నారు. చంద్రబాబు లాంటి నాయకుడిపై అశ్లీల పదజాలం ప్రయోగించినా.. ఆయన స్థాయిని ఏమాత్రం తగ్గించలేరని వర్ల రామయ్య అన్నారు. అంబటి వాడిన భాషను అతని కుటుంబ సభ్యులు సమర్థిస్తారా? లేక ఛీ కొడతారా? అనే ప్రశ్నను ప్రజల ముందుంచారు. ఇలాంటి వ్యక్తిని భరిస్తున్న కుటుంబ



సభ్యుల సహనాన్ని అభినందించాల్సిందేనని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.గతంలో జగన్ శ్రీమతిపై నోరుజారిన టీడీపీ నేతపై వెంటనే కేసులు పెట్టి అరెస్ట్ చేసిన సందర్భాలను గుర్తు చేసిన వర్ల రామయ్య.. ఇప్పుడు అంబటి రాంబాబు విషయంలో జగన్ ఏం చర్యలు తీసుకుంటారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీ అధ్యక్షుడిగా జగన్ వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోతే.. అంబటి వ్యాఖ్యలను జగన్ సమర్థించినట్లు భావించాల్సి వస్తుందని హెచ్చరించారు.టీడీపీ వర్గాలను రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలనే వైసీపీ ప్రయత్నాలు సాగవని వర్ల రామయ్య స్పష్టం చేశారు. అంబటి ప్రవర్తనకు ప్రజలు గత ఎన్నికల్లోనే తగిన బుద్ధి చెప్పారని, అయినా అతని తీరు మారకపోవడం సిగ్గుచేటన్నారు. అంబటి రాంబాబు లాంటి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతల విషయంలో పోలీసులు ఎలాంటి రాజీ పడకూడదని వర్ల రామయ్య పేర్కొన్నారు.

## వైసీపీ ప్రచారం పూర్తిగా అసత్యం : మంత్రి పయ్యావుల కేశవ్

**అమరావతి, జనవరి 31:** టీటీడీ లడ్డూ కల్తీ వ్యవహారంలో వైసీపీకి ఎలాంటి క్లీన్ చిట్ రాలేదని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌స్పష్టం చేశారు. వైసీపీ తమకు క్లీన్ చిట్ వచ్చినట్లు చేసుకుంటున్న ప్రచారం పూర్తిగా అసత్యమని, దేవదేవుడి విషయంలో పాపం చేసి సంబరాలు చేసుకోవడానికి ఆ పార్టీ నేతలకు సిగ్గుండాలని విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం స్వామివారి లడ్డూ పవిత్రతను కాపాడేందుకు అనేక పకడ్బందీ నిబంధనలు పెట్టిందని.. కానీ, వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ నిబంధనలను సడలించి కల్తీకి బీజం వేసిందని అన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలోనే 2022లో సీఎఫ్‌టీఆర్ఐ(సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) నెయ్యి పేరిట సరఫరా అయిన పదార్థాల్లో జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారించిందని.. ఆ నివేదికను నాటి వైసీపీ ప్రభుత్వం తొక్కిపెట్టడంతో పాటు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రి



విమర్శించారు. దేవుడి ప్రసాదానికి ముడిసరకు పంపిణీని ఆర్థిక అంశంగా మాత్రమే గత పాలకులు చూశారన్నారు. వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్నకు హవాలా మార్గంలో వచ్చిన డబ్బు ఎవరెవరికి వెళ్లిందో తేలాల్సి ఉందన్నారు. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక ల్యాబ్ అయిన ఎన్‌డీడీబీ(నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు) జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారణ చేసిన అంశాన్నే సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారని.. ఇదే విషయం సిట్(స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) అనుబంధ ఛార్జ్ షీట్ 35వ పేజీలో స్పష్టంగా ఉందని మంత్రి వివరించారు.వైసీపీ చెబుతున్నట్లుగా క్లీన్ చిట్ ఎక్కడ వచ్చిందో వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని పయ్యావుల కేశవ్ డిమాండ్ చేశారు. చేసిన తప్పుకు క్షమాపణలు కోరాల్సింది పోయి, తప్పే జరగనట్లు ప్రజలను మోసం చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. చేసిన పాపానికి సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేస్తారా అంటూ ఫైర్ అయ్యారు. జరుగుతున్న విపరీత ప్రచారాలు చూసి తట్టుకోలేకే వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్నామే తప్ప.. తిరుమల శ్రీవారి విషయంలో రాజకీయం ఉద్దేశం తమకు లేదని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.

## జగన్ అవినీతి మూలాల్లోంచి వైసీపీ పుట్టింది : మంత్రి గొట్టిపాటి రవికుమార్

**పశ్చిమగోదావరి, జనవరి 31 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి అవినీతి మూలాల్లోంచి పుట్టిన పార్టీ.. వైసీపీ అని ఎద్దేవా చేశారు. శనివారం భీమవరంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించి, పలు కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. అక్కడి మున్సిపల్ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు.మహిళల సాధికారతకు ఎన్టీఆర్ కృషి..తెలుగు ప్రజలకు గుర్తింపు తెచ్చిన ఏకైక వ్యక్తి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యాఖ్యానించారు. మహిళలకు సమాన ఆస్తి హక్కు కల్పించి.. వారి సాధికారత కోసం ఎన్టీఆర్ కృషి చేశారని చెప్పుకొచ్చారు. సంక్షేమంలో ఎన్టీఆర్ స్ఫూర్తిని నేడు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్



కొనసాగిస్తున్నారని తెలిపారు. వైసీపీ నాయకులు అసత్య ప్రచారా లతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు.వైసీపీ అసత్య ప్రచారం.తిరుమలకి ఉన్న గౌరవాన్ని వైసీపీ భ్రష్టుపటి ంచిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఫైర్ అయ్యారు. తిరుమల కల్తీ నెయ్యి విషయంలో వైసీపీ అసత్య ప్రచారం చేస్తోందని ఆగ్రహించారు. టీటీడీకి డిక్లరేషన్ సమర్పించడాన్ని జగన్ తుంగలో తొక్కారని దుయ్యబట్టారు. 70 శాతం పూర్తయిన పోలవరాన్ని నాశనం చేశారని ఫైర్ అయ్యారు. ఆంధ్రులకు రాజ ధాని లేకుండా చేసిన దుర్మార్గుడు జగన్ మోహన్ రెడ్డి అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఏపీ ప్రభుత్వం బంపర్ ఆఫర్ ఇ-సైకిళ్లపై రూ.10 వేల రాయితీ

**అమరావతి, జనవరి 31:** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూటమి ప్రభుత్వం బంపర్ ఆఫర్ ఇచ్చిం ది. ఇ-సైకిళ్లపై భారీ రాయితీ కల్పిస్తోంది. పర్యావరణ హితం కోసం ఈ ఇ- సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు అధికారులు వెల్లడిం చారు. ఈ మేరకు ఇప్పటికే ఈ-మోటో రాడ్స్ పరిశ్రమతో ప్రభు త్వం ఒప్పందం చేసుకుంది. కాగా, ఈ సైకిళ్లు ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 40 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తాయని అధికారులు తెలిపారు. అంతేకాకుండా ఈ సైకిళ్లను పంపిణీ చేయడంలో ఏపీ ప్రభుత్వం గిన్నిస్ రికార్డు సృష్టించింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా చిత్తురూ జిల్లా కలెక్టర్ గిన్నీస్ సర్టిఫికెట్ అందుకున్నారు.రూ. 10 వేల రాయితీ. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గాన్ని పర్యావరణ హితంగా మార్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా ఇ- సైకిళ్లను అందించా లని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో కుప్పం ప్రాంతంలో ఇ-సైకిళ్లను ప్రవేశపెట్టారు. వాస్తవానికి ఒక్కో సైకిల్ ధర



రూ. 35 వేలుగా ఉంది. కానీ ప్రభుత్వం రూ. 10 వేల రాయితీ ఇస్తుండ టంతో రూ. 25 వేలకే వీటిని సొంతం చేసుకోవచ్చు. ఇ- సైకిళ్ల పంపిణీలో గిన్నీస్ రికార్డు..కుప్పంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు.. లబ్ధిదారులకు ఇ- సైకిళ్లు పంపిణీ చేశారు. తూంసీలోని ప్రజావేదిక వద్దకు దాదాపు 3 కిలోమీటర్ల ఇ-సైకిల్‌పై ర్యాలీగా చేరుకున్నారు సీఎం చంద్రబాబు. కాగా, కుప్పంలో 24 గంటల వ్యవధిలో 5,555 ఇ- సైకిళ్ల పంపిణీ చేపట్టి చిత్తూరు జిల్లా గిన్నిస్ రికార్డు సాధించింది. దీంతో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గిన్నిస్ రికార్డు పత్రాన్ని చిత్తూరు జిల్లా కలెక్టర్ అందుకున్నారు. కాగా, కుప్పంలోనే ఈ ఇ-సైకిళ్లను ఇ-మోట రాడ్ అనే సంస్థ అసెంబుల్ చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. కొత్త చరిత్రకు కుప్పం శ్రీకారం చుట్టిందని చెప్పారు. కుప్పంలో 5,555 ఇ-సైకిళ్లు పంపిణీ చేసి చరిత్ర సృష్టించామని తెలిపారు. అయితే గిన్నిస్ రికార్డు వచ్చిందని కాదని.. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ ఇ- సైకిళ్లకు ఇంటిపై ఉత్పత్తయ్యే విద్యుత్‌తోనే ఛార్జింగ్ చేసుకోవచ్చని.. ఈ సూపర్ సైకిల్ పైసా ఖర్చు లేకుండానే దూసుకెళ్తుందని చెప్పారు. ఎన్నికల్లో సైకిల్‌కు ఓటేశారని.. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించామని చెప్పారు సీఎం చంద్రబాబు.

## ఆరోజు పవన్ కళ్యాణ్ అన్న చేసిన సాయం జీవితాంతం గుర్తుంచుకుంటా

**అమరావతి, జనవరి 31:** ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు మంత్రి నారా లోకేశ్. తాను మొదటి సారి పవన్‌ను కలిసిన సందర్భం గురించి చెప్పారు. సీఎం చంద్రబాబు అరెస్ట్ అయిన సమయంలో పవన్ తనతో మాట్లాడిన విధానం, తమ కుటుంబానికి అండగా ఉన్న విధానం తనపై ప్రభావం చూపించి ందన్నారు. అది తన జీవితాంతం గుర్తుపెట్టుకుంటానని లోకేశ్ అన్నారు. ఈ మేరకు కాకినాడ జేఎన్‌టీయూలో జరిగిన హలో లోకేశ్ కార్యక్రమంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు.జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ మధ్య అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇద్దరికీ ఒకరంటే ఒకరికి అమితమైన గౌరవం ఉంది. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో గెలిచాక ప్రమాణ స్వీకార కార్యక్రమంలో.. పవన్ కళ్యాణ్ వద్దంటున్నా నారా లోకేశ్ ఎంతో గౌరవంగా ఆయన కాళ్లకు నమస్కరించడం వాళ్లిద్దరి మధ్య ఉన్న అనుబంధానికి నిదర్శనం. తాజాగా పవన్ కళ్యాణ్ తమ కుటుంబానికి చేసిన సాయాన్ని నారా లోకేశ్ గుర్తుచే సుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌తో తన తొలి భేటీ గురించి చెప్పారు.కాకినాడ జేఎన్‌టీయూలో జరిగిన 'హలో లోకేష్' కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు



చెందిన విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన చాలా కూల్‌గా సమాధానాలు ఇచ్చారు. ఈ క్రమంలో పవన్, లోకేశ్.. ఇద్దరూ సొంత అన్నదమ్ముల కంటే ఎక్కువ అనుబంధంతో మెలుగుతున్నారు.. అసలు మీ బంధం ఎప్పుడు, ఎక్కడ, ఎలా మొదలైంది? అని ఓ విద్యార్థి నుంచి ప్రశ్న వచ్చింది. దీనికి లోకేశ్ సమాధానమిస్తూ.. "తాను ఏపీలో 2014 ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత మొదటిసారి జనసేన అధినేతగా ఉన్న పవన్ కళ్యాణ్‌ను కలిశాను. అప్పుడు సీఎం చంద్రబాబు ఆయన్ను డిన్నర్‌కు ఆహ్వానించారు. అప్పడే ఆయన్ను మొదటిసారి చూడటం.. అంతకుముందు సినిమాల్లోనే చూశా" అని లోకేశ్ తెలిపారు.అది నా జీవితాంతం గుర్తుపెట్టుకుంటా..ఆనాటి నుంచి తమ బంధం కొనసాగిందని నారా లోకేశ్ చెప్పుకొచ్చారు. అయితే చంద్రబాబును 2023 సెప్టెంబర్లో అరెస్ట్ చేసి రాజమండ్రి జైలుకు తరలించినప్పుడు.. పవన్ అక్కడికి వచ్చారని చెప్పారు. ఆరోజు పవన్ కళ్యాణ్ తనతో మాట్లాడిన విధానం, తమ కుటుంబానికి అండగా నిలిచిన విధానం తనపై ఎంతో ప్రభావం చూపిందన్నారు. దీన్ని తాను జీవితాంతం సందర్భంగా మాట్లాడుతూ.. అంతా బాగున్నప్పుడు అందరూ పలకరిస్తారని, అందరూ ఇంటికి వస్తారని విద్యార్థులతో లోకేశ్ అన్నారు. కానీ కష్టం వచ్చినపుడు చాలా తక్కువ మంది మనకు అండగా నిలబడతారు అని అన్నారు. అలాంటి వారే నిజమైన మిత్రులు అని విద్యార్థులకు లోకేశ్ చెప్పారు.కాగా, ఈ కార్యక్రమంలో తన జీవితంలోని పలు విషయాల గురించి నారా లోకేశ్ విద్యార్థులతో పంచుకున్నారు. తాను అమెరికా విద్యావిధానంలో చదివానని.. అక్కడ హాజరుకు కూడా మార్కులు ఉంటాయని చెప్పారు. మార్కుల కోసమైనా తాను కాలేజీ బంక్ కొట్టలేదని లోకేశ్ చెప్పారు. ఇక తనకు 90 శాతం అటెండెన్స్ ఉంటే.. తన భార్య బ్రాహ్మణికి వంద శాతం ఉండేదని కాలేజీ రోజులను లోకేశ్ గుర్తుచేసుకున్నారు.

# ఎన్‌సీపీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర పవార్ ఎన్నిక



**ముంబై:** దివంగత ఎన్‌సీపీ చీఫ్ అజిత్ పవార్ సతీమణి, రాజ్యసభ ఎంపీ సునేత్ర పవార్ ఎన్‌సీపీ శాసనసభాపక్ష నేత గా ఏకగ్రీవ ంగా ఎన్నికయ్యారు. లెజిస్లేటివ్ బిల్డింగ్‌లో శనివారంనాడు ఎన్‌సీ పీ ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. సునేత్ర పేరును ఎమ్మెల్యే దిలీప్ వాల్సే పాటిల్ ప్రతిపాదించగా, ఎన్‌సీపీ మంత్రి ఛగన్ భుజ్‌బల్ బలపరిచారు. అనంతరం ఏకగ్రీవంగా పార్టీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర ఎన్నికయ్యారు. అజిత్ పవార్ స్థానంలో రాష్ట్ర మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా సునేత్ర పవార్ సాయంత్రం 5 గంటలకు ప్రమాణస్వీకారం చేయనున్నారు. దీంతో మహారాష్ట్రలో తొలి మహిళా ఉప ముఖ్యమంత్రిగా ఆమె రికార్డు నెలకొల్పనున్నారు.సునేత్ర పవార్ 2024 లోక్‌సభ ఎన్నికల వరకూ అంతగా ప్రచారంలోకి రాలేదు. ఆ ఏడాది బారామతి నుంచి ఎన్‌సీపీ అభ్యర్థిగా ఆమె పోటీ చేశారు. అయితే ఎన్‌సీపీ (ఎస్‌పీ) ఎంపీ సుప్రియా సూలే చేతిలో ఆమె ఓడిపోయారు. అనంతరం రాజ్యసభకు సునేత్ర ఎన్నికయ్యారు.అజిత్ పవార్ మరణాంతరం ఎన్‌సీపీ వర్గాలు విలీనం కానున్నాయనే ప్రచారం జరిగింది. మహాయుతి కూటమిలో సునేత్ర చేరుతారా లేదా అనేది తమకు తెలియదని ఎన్‌సీపీఎస్‌పీ, శరద్ పవార్ కుటుంబ సభ్యులు తెలిపారు. అజిత్ పవార్ కుటుంబం, పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా బీజేపీ సపోర్ట్ చేస్తుందని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ వ్యాఖ్యానించారు. సునేత్ర ప్రమాణస్వీకారం విషయం మీడియా ద్వారానే తనకు తెలిసిందని శరద్ పవార్ మీడియాకు శనివారంనాడు తెలిపారు. ఎన్‌సీపీ, ఎన్‌సీపీఎస్‌పీ వర్గాలు విలీనం కావాలని అజిత్ పవార్ ఆశించారని, ఆ దిశగా ప్రయత్నాలు కొనసాగుతాయని వివరించారు.

# బంగాల్‌లో టీఎంసీ సర్కార్ ఉంటే దేశానికే ముప్పు



**బంగాల్ :** బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బంగాల్‌లో టీఎంసీ ప్రభుత్వం 'చొరబాటుదారులకు ఆశ్రయం' కల్పిస్తోందని, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దేశ భద్రతనే పణంగా పెడుతోందని ఆయన మండిపడ్డారు. ఉత్తర 24 పరగణాల జిల్లా బరాక్‌పుర్‌లో జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. 'మా, మట్టి, మనుష్' (అమ్మ, మట్టి, మనిషి) నినాదంతో అధికారంలోకి వచ్చిన మమత పాలనలో, నేడు ఆ మూడూ ప్రమాదంలో పడ్డాయని ఆయన ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మమత ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని, దేశ రక్షణ కోసం బంగాల్‌లో బీజేపీ జెండా ఎగరడం అత్యవసరమని అమిత్ షా తేల్చిచెప్పారు.'మా, మట్టి, మనుష్', అన్నీ ప్రమాదంలోనే!మమత బెనర్జీ స్లోగన్‌ను ఉదహరిస్తూ అమిత్ షా విశ్లేషించారు. "మమత దీదీ 'మా, మట్టి, మనుష్' నినాదంతో అధికారంలోకి వచ్చారు. కానీ నేడు బంగాల్‌లో ఈ మూడూ సురక్షితంగా లేవు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు. వారికి భద్రత కరవైంది. బంగాల్ నేలను చొరబాటుదారులు మింగేస్తున్నారు. ఇక్కడి సామాన్య ప్రజలు మమత సిండికేట్ ఆగడాలతో, దోపిడీలతో నలిగిపోతున్నారు" అని షా విమర్శించారు.అమిత్ షా తన ప్రసంగంలో చొరబాట్ల అంశాన్ని ప్రధానంగా లేవనెత్తారు. ఇది కేవలం రాష్ట్ర సమస్య కాదని స్పష్టం చేశారు."బంగాల్‌లో చొరబాటుదారులు యథేచ్ఛగా వస్తున్నారు. ఇది ఇప్పుడు కేవలం బంగాల్ సమస్య కాదు, మొత్తం దేశ భద్రతకే ముప్పుగా మారింది. సరిహద్దుల్లో కంచె వేయడానికి భూమి ఇవ్వాలని కోర్టులు ఆదేశించాయి. అయినా సరే మమత ప్రభుత్వం సరిహద్దు భద్రతా దళానికి భూమి ఇవ్వడం లేదు. ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటున్నారు. ఎందుకంటే ఆ చొరబాటుదారులు టీఎంసీకి ఓటు బ్యాంకుగా మారారు" అని అన్నారు. "రాష్ట్రంలోని పోలీసులు, అధికారులు అక్రమ వలసదారులను అడ్డుకోవడం లేదు. నకిలీ పత్రాలు సృష్టించి వారిని దేశమంతటా పంపిస్తున్నారు. దీనివల్ల దేశంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయి." అని ఆరోపించారు. రావణుడిలా అహంకారంమమత బెనర్జీ తీరును రామాయణం లోని రావణుడితో పోల్చుతూ షా వ్యాఖ్యలు చేశారు. "రాముడు సముద్రంపై వారధి కడుతున్నప్పుడు, ఈ భూమ్మీద నన్ను ఓడించ వారే లేరని రావణుడు అహంకరించి అనుకున్నాడు. కానీ ఏం జరిగిందో అందరికీ తెలుసు. మమత జీ, మీరు కూడా అలాగే అనుకుంటున్నారు. కానీ ఈసారి బీజేపీ సునామీని ఆపలేరు. వచ్చే ఎన్నికల్లో మాకు 50 శాతానికి పైగా ఓట్లు వస్తాయి. భారీ మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుంది" అని జోస్యం చెప్పారు. "కేంద్ర ప్రభుత్వం వందేమాతరం 150వ వార్షికోత్స వాన్ని ఘనంగా జరపాలని నిర్ణయించింది. కానీ పార్లమెంటులో దీనిపై చర్చను టీఎంసీ ఎంపీలు అడ్డుకున్నారు. కేవలం చొరబాటుదారులను సంతోష పెట్టడానికే మమత ఇలా చేస్తున్నారు. వందేమాతరాన్ని వ్యతిరేకి ంచడం అంటే మోదీని వ్యతిరేకించడం కాదు, బంగాల్‌ను, భారతదేశ గౌరవాన్ని అవమానించడమే" అని మండిప డ్డారు.అవినీతి మంటలుబం గాల్‌లో అవినీతి ఏ స్థాయికి చేరిందో చెప్పడానికి ఇటీవలి అగ్నిప్రమాదాన్ని షా ఉదహరించారు. "ఇటీవల ఆనందాపుర్‌లోని మోమో ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం జరిగింది. అది ప్రమాదం కాదు, మమత సర్కార్ అవినీతి ఫలితం. ఆ ఫ్యాక్టరీ యజమానులను ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదు? వారు అధికార పార్టీకి సన్నిహితులు కాబట్టే వదిలేశారా? అసలు బంగాల్‌లో పరిపాలన ఉందా?" అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో అవినీతి మచ్చున్న మంత్రులకు టికెట్లు ఇవ్వొద్దని సవాల్ విసిరారు. టీఎంసీ బెదిరింపులకు మతువా నమశూద్ర వర్గాలు భయపడొద్దని షా ధైర్యం చెప్పారు. వారి ఓటు హక్కును ఎవరూ లాక్కోలేరని భరోసా ఇచ్చారు. బంగాల్‌లో 'దేశభక్తుల ప్రభుత్వాన్ని' స్థాపించడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# శాసనసభాపక్షనేతగా సునేత్ర పవార్- మహా డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం ఎప్పుడంటే



**మహారాష్ట్ర :** ఎన్‌సీపీ అధినేత, దివంగత అజిత్ పవార్ సతీమణి, రాజ్యసభ ఎంపీ సునేత్రా పవార్ మహారాష్ట్ర తొలి మహిళా ఉప ముఖ్యమం త్రిగా ప్రమాణం చేసేందుకు రంగం సిద్ధమైంది. సాయంత్రం 5 గంటలకు ఆమె ప్రమాణం చేయనున్నారని అధికార వర్గాలు తెలిపాయి. శనివారం తెల్లవారుజామున బారా మతి నుంచి ముంబయి చేరుకున్న సునేత్రా పవార్‌ను ఆ పార్టీ నేతలు ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరేలు సునేత్రా పవార్‌ను కలిశారు. ఆ తర్వాత మధ్యాహ్నం జరిగిన శాసనసభాపక్ష సమావేశంలో సునేత్రా పవార్‌ను ఎన్‌సీపీ నేతగా ఎన్నుకున్నారు.2024 వరకు రాజకీయాలకు దూరంగా ఉన్న సునేత్రా పవార్ గతేడాది జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఎన్‌సీపీ తరఫున బారామతి నుంచి పోటీ చేసి ఎన్‌సీపీ-ఎస్‌పీ వర్గం అధినేత శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత ఎన్?సీపీ తరఫున రాజ్యసభకు ఎన్నికయ్యారు.ఉపముఖ్యమంత్రిగా సునేత్ర పవార్! మరోవైపు, ఎన్‌సీపీ మహారాష్ట్ర యూనిట్ చీఫ్ సునీల్ తట్కరే మీడియాతో మాట్లాడారు. తమ పార్టీ నాయకులు, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌ను కలిసి సునేత్ర పవార్‌ను శాసనసభాపక్ష నాయకురాలిగా నియమిస్తూ జారీ చేసిన లేఖను అందజేస్తారని పేర్కొన్నారు. శాసనసభాపక్ష సమావేశం మధ్యాహ్నం 2 గంటల ు జరిగిందని, ఆ సమావేశంలో ఆమెను నాయకురాలిగా ప్రకటిం చామని చెప్పారు. మరోవైపు, ఎమ్మెల్యేల పార్టీ సమావేశానికి ముందు, ఎన్‌సీపీ నాయకులు ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరే దివంగత అజిత్ పవార్ అధికారిక నివాసంలో సునేత్ర పవార్‌ను కలిశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై ఆమెతో చర్చలు జరిపా రు. శాసనసభాపక్ష సమావేశానికి ముందు ఎన్‌సీపీ నాయకులు దివంగత అజిత్ పవార్‌కు నివాళులర్పించారు.అలాంటి పరిస్థితుల్లోనూ వారు అవకాశాల కోసం చూస్తున్నారు!ఇదిలా ఉండగా, శివసేన నాయకుడు సంజయ్ రౌత్ అధికార బీజేపీపై విమర్శలు గుప్పించారు. ఎన్‌సీపీ అధినేత, మహారాష్ట్ర ఉపముఖ్య మంత్రి అజిత్ పవార్ మరణంలోనూ బీజేపీ అవకాశాల కోసం చూస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అజిత పవార్ భార్య సునేత్రా పవార్ ఉపముఖ్యమ ంత్రిగా ప్రమాణం చేసే ప్రస్తావనపై మట్లాడానికి ఆయన నిరాకరించారు. "అజిత్? పవార్ సంతాప దినాలతో బీజేపీకి సంబంధం లేదు. వారు అంతటి బాధాకరమైన పరిస్థితిలో ఉన్నా, వారు మాత్రం అవకాశాల కోసం ఎదురుచూ స్తున్నారు. ఈ విషయం గురించి మాట్లాడానికి ఇది సరైన సమ యం కాదు. సంతాప దినాలు ముగిసిన తర్వాత నేను ఈ విష యం గురించి చర్చిస్తాను." అని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. మరోవైపు, ఉప ముఖ్యమంత్రి విషయంపై శరద్ పవార్ చేసిన వ్యాఖ్యల గురించి విలేకరి ప్రశ్నించారు. ఆ సమాచారం కేవలం బీజేపీ అగ్రనాయ కులు లేదా ఎన్‌సీపీ నాయకులకు తెలిసి ఉండవచ్చని ఆయన చెప్పారు.విలీనానికి అజిత్ అనుకూలంగా ఉండేవారు! అంతకుముందు, ఎన్‌సీపీ నాయకుడు అజిత్ పవార్ ఆకస్మిక మరణం నేపథ్యంలో మహారాష్ట్ర రాజకీయాల్లో తదుపరి పరిణా మాలపై తీవ్ర చర్చ నడిచింది. ఈ క్రమంలో అజిత్ పవార్ చిన్నా న్న శరద్ పవార్ స్పందించారు. ఎన్‌సీపీ రెండు వర్గాలు విలీనా నికి అజిత్ అనుకూలంగా ఉండేవారని గుర్తుచేసుకున్నారు. అయి తే, విలీనంపై అంతకుముందే చర్చలు జరిగాయని, ఫిబ్రవరి 12న రెండు వర్గాలు కలిసిపోవాలని అజిత్ కోరుకున్నాడని వెల్లడించారు. కానీ, దురదృష్టవశాత్తూ విమాన ప్రమాదంతో ఆ చర్చలు ఆగిపోయాయని వ్యాఖ్యానించారు. ుహారాష్ట్రలో అధికారిక కూటమి మహాయుతిలో ఎన్‌సీపీ భాగం. ఇప్పుడు అజిత్ పవార్ స్థానంలో సునేత్ర డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేస్తే ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె నిలుస్తారు. శనివారం సాయంత్రం కార్యక్రమం జరగనుందని, ఇందులో ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత శరద్ పవార్, ఆయన కుమార్తె సుప్రియా సూలే పాల్గొనకపోవచ్చని సమాచారం.

# నాకు తెలియదు సునేత్రకు డిప్యూటీ సీఎంపై శరద్ పవార్



**మహారాష్ట్ర :** మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా దివంగత అజిత్ పవార్ సతీమణి, రాజ్యసభ ఎంపీ సునేత్ర పవార్ ప్రమాణ స్వీకారం చేయడంపై ఎన్‌సీపీ-ఎస్‌సీపీ అధినేత శరద్ పవార్ స్పందించారు. ఆ విషయంపై తనకు ఎలాంటి సమాచారం లేదని ఆయన స్పష్టం చేశారు. తనకు కూడా మీడియా ద్వారానే విషయం తెలిసిందని పేర్కొన్నారు. శనివారం బారామతిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పలు వ్యాఖ్యలు చేశారు. ఎన్‌సీపీకి చెందిన రెండు వర్గాలు ఏకమవ్వాలన్నదే అజిత్ పవార్ ఆశయమని తెలిపారు.'ప్రమాణ స్వీకారం గురించి మాకు ఎలాంటి సమాచారం లేదు. మీడియాలో వచ్చిన వార్తల ద్వారానే మేము తెలుసుకున్నాం. ఆ విషయంపై నాకు ఏమీ తెలియదు. ఈ నిర్ణయం పార్టీ స్థాయిలో తీసుకుని ఉండవచ్చు. ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరే వంటి కొందరు నేతలు ఈ అంశంలో చొరవ తీసుకున్నారు అనుకుంట. వారు ఏదో నిర్ణయం తీసుకుని ఉండవచ్చు' అని శరద్ పవార్ తెలిపారు.అజిత్ పవార్ మరణం అనంతరం వెంటనే రాజకీయ నిర్ణయాలు ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించగా, ముంబయిలోని మహాయుతి ప్రభుత్వ నేతల స్థాయిలో నిర్ణయాలు జరుగుతున్నాయని శరద్? పవార్ తెలిపారు. 'కుటుంబంలో ఏదైనా సమస్య వస్తే కుటుంబం మొత్తం కలిసే ఉంటుంది. కుటుంబంలో ఎలాంటి సమస్యలు లేవు. ఈ చర్చలన్నీ ఇక్కడ జరగడం లేదు. అవన్నీ ముంబయిలోనే జరుగుతున్నాయి. ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరే సహా ఇతర సీనియర్ నేతలు ఈ అంశాలపై చర్చిస్తున్నారు. జరుగుతున్న పరిణామాలు అవన్నీ వారి తీసుకున్న నిర్ణయాల్లాగే కనిపిస్తున్నాయి. దీనిపై నేను వ్యాఖ్యానించను' శరద్ పవార్ అన్నారు.అజిత్ పవార్ కోరిక నేరవేరాలని భావిస్తున్నట్లు శరద్ పవార్ తెలిపారు. 'అజిత్ పవార్, శశికాంత్ శిందే, జయంత్ పాటిల్ రెండు వర్గాల విలీనంపై చర్చలు ప్రారంభించారు. విలీనానికి తేదీ కూడా నిర్ణయించారు. ఫిబ్రవరి 12న విలీనం జరగాల్సి ఉంది. అయితే, ఆ తేదీకి ముందే అజిత్ మనలను విడిచి వెళ్లిపోయారు అజిత్ పవార్ ప్రజా సమస్యలను లోతుగా అర్థం చేసుకుని, వారికి న్యాయం దక్కేలా పనిచేసేవారు. బారామతి ప్రజలు ఎప్పుడూ ఆయనకు అండగా నిలిచారు. ఆయన తన బాధ్యతల్లో ఎప్పుడూ వెనుకాడలేదు. ఆయన మృతి మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. ఈ పరిస్థితుల్లో మనం ధైర్యంగా ముందుకు సాగాలి. ప్రజల బాధలు తగ్గించే దిశగా పనిచేయాలి. ఆయన అనుసరించిన విలువలు, విధానాలను కొనసాగించాలి. ఆయన కుటుంబంలోని కొత్త తరం తప్పకుండా ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తుందని నాకు నమ్మకం ఉంది' అని శరద్ పవార్ అన్నారు. ఇక రెండు ఎన్‌సీపీ వర్గాల విలీనమైతే ఎన్‌డీఏలో చేరుతారా? అని అడగ్గా, ఇవన్నీ మీడియా వైపు జరుగుతున్న చర్చలే అని ఇక్కడ అలాంటిదేమి లేదని శరద్ పవార్ స్పష్టం చేశారు..ఈనెల 27న జరిగిన విమాన ప్రమాదంలో ఎన్?సీపీ అధినేత, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ దుర్మరణం చెందారు. దీంతో ఎన్‌సీపీ రెండువర్గాలు విలీనమయ్యే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరిగింది. అయితే అజిత్ పవార్ సతీమణి సునేత్రా పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనుండటంతో ఎన్?సీపీ వర్గాల విలీనం దాదాపు లేనట్లే అనే తెరపైకి వచ్చింది.

అయితే సునేత్రా పవార్ మహారాష్ట్ర తొలి మహిళా ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసేందుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఆమె తన కుమారుడితో కలిసి దక్షిణ ముంబయిలోని దేవగిరి నివాసానికి చేరుకున్నారు. శనివారం మధ్యాహ్నం సమావేశం కానున్న ఎన్?సీపీ శాసనసభాపక్షం, సునేత్రాపవార్‌ను తమనేతగా ఎన్నుకోనుందని ఆ పార్టీ సీనియర్ నేత ఛగన్ బుజ్‌బల్ తెలిపారు. అజిత్ పవార్ కుటుంబం, ఎన్?సీపీ ఏ నిర్ణయం తీసుకున్నా అందుకు బీజేపీ మద్దతు ఉంటుందని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. కష్టకాలంలో అజిత్ పవార్ కుటుంబానికి, ఎన్?సీపీకి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏ సభలోనూ సభ్యురాలు కానీ సునేత్రా పవార్ అజిత్ పవార్ మృతితో ఖాళీ అయిన బారామతి ఉప ఎన్నికలో పోటీ చేసే అవకాశం ఉంది.

# ఈసారి నేను అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయం



**చెన్నై:** డీఎండీకే ఫీనిక్స్ పక్షి లాంటిందని, పడిలేచిన కెరటంలా మళ్ళీ పైకొస్తుందని, ఈసారి తాను అసెంబ్లీలో అడుగుపెట్ట డం తథ్యమని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమలత ధీమా వ్యక్తం చేశారు. తెన్‌కాశి జిల్లా ఆలంకులం వద్ద రోడ్‌షోలో ఆమె మాట్లాడుతూ డీఎండీకే ఫినిక్స్ పక్షి లాంటిదని అలాగే తమ పార్టీ సుస్థిరంగా ఉంటుందన్నారు. విజయకాంత్ ముఖ్యమంత్రి అయ్యుంటే ఐదేళ్లపాటు పరిపాలించి ప్రజలకు సేవలందించి ఉండేవారని, అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రజలందరి హృదయాల్లో శాశ్వతస్థానం సంపాదించుకున్నారన్నారు.పార్టీ శ్రేణులంతా ఎదురుచూస్తున్నట్లే త్వరలో ఓ మంచి కూటమిలో పార్టీ స్థానం సంపాదించుకుని ఎన్నికల్లో విజయ ఢంకాను మోగిస్తుందని ఆమె పేర్కొ న్నారు. ఆలంకులం వద్ద తనకు స్వాగతం పలుకుతూ అసెంబ్లీ ముందు తాను నిలిచి ఉన్నట్లు బ్యానర్‌ను పోలీసులు తొలగించారని, బ్యానర్ తొలగించినంత మాత్రానా తాను అసెంబ్లీకి వెళ్ళలేనా అని ప్రశ్నించారు. పార్టీ యువజన విభాగం కార్యదర్శి విజయ ప్రభాకరన్ కూడా ప్రసంగించారు

# పశ్చిమ బెంగాల్‌లో కూలిన వంతెన మమతా ప్రభుత్వంపై బీజేపీ ఫైర్



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లో ఒక బ్రిడ్జి కూలిపోయింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. ఈ సంఘటన నేపథ్యంలో సీఎం మమతా బెనర్జీ ప్రభుత్వంపై బీజేపీ మండిపడింది. ఆ రాష్ట్రంలో కూలిన వంతెనల జాబితాను బయటపెట్టింది. ) పశ్చిమ బెంగాల్‌లోని కూచ్ బెహార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం సీతల్‌కుచి బ్లాక్‌లోని దేబ్‌నాథ్‌పారా ప్రాంతంలో ఒక వంతెన కూలిపోయింది. పాత వంతెనపై భారీ వాహనం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు.కాగా, అధికార తృణముల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వంపై బీజేపీ మండిపడింది. మమతా బెనర్జీ పాలనలో పలు వంతెనలు కూలినట్లు ఆరోపించింది. మఝేర్‌హాట్ వంతెన, వివేకానంద ఫ్లైఓవర్, ఉల్టాడంగా ఫ్లైఓవర్, మంగంజ్ కెనాల్ వంతెన, కాక్‌ద్వీప్ వంతెనతో సహా పలు ప్రధాన బ్రిడ్జీలు కూలడాన్ని ప్రస్తావించింది. 'మమత పాలనలో చాలా వంతెనలు నరకానికి దారులుగా మారాయి' అని ఎక్స్ పోస్ట్‌లో బీజేపీ విమర్శించింది.

# బలూచిస్తాన్‌లో బీఎల్‌ఏ కాల్పులు 10 మంది పాక్ పోలీసులు, 37 మంది బీఎల్‌ఏ ఉద్యమకారులు మృతి



**పాకిస్తాన్ :** ఆధీనంలో ఉన్న ప్రత్యేక ప్రాంతం బలూచిస్తాన్‌లో ఆ ప్రాంతానికి చెందిన తిరుగుబాటు సంస్థ బీఎల్‌ఏ (బలూచ్ లిబరేషన్ ఆర్మీ) పాక్ భద్రతా సిబ్బందిపై దాడులకు దిగింది. దీంతో పాక్ పోలీసులు కూడా ఎదురుదాడులకు దిగారు. ఈ కాల్పుల్లో 10 మంది పాక్ పోలీసులు మరణించగా, 37 మంది వరకు బీఎల్‌ఏ ఉద్యమకారులు మరణించినట్లు తెలుస్తోంది. బలూచిస్తాన్ ప్రాంతంలోని ఐదు జిల్లాలకు చెందిన 12 ప్రదేశాల్లో, ఏకకాలంలో 'ఆపరేషన్ హీరోఫ్' పేరుతో బీఎల్‌ఏ దాడులకు దిగింది.పాకిస్తాన్ ఆర్మీ, భద్రతా సిబ్బందిపై గన్స్, ఇతర ఆయుధాలతో దాడి చేయడంతోపాటు ఆత్మాహుతి దాడులకు దిగింది. క్వెట్టా, మాస్తంగ్, నుష్కి, పస్ని, గ్వాదర్ జిల్లాల్లో బీఎల్‌ఏ దాడులు చేసింది. దీంతో పాక్ సిబ్బంది కూడా ఎదురు కాల్పులకు దిగి, బీఎల్‌ఏ దాడుల్ని తిప్పికొట్టారు. దీంతో ఇరువైపులా పలువురు హతమయ్యారు. 10 మంది పాక్ సిబ్బంది, 37 మంది బీఎల్‌ఏ తిరుగుబాటుదారులు మరణించారు. ఈ దాడులు చేసింది తామేనని బీఎల్‌ఏ ప్రకటిం చుకుంది. మిలిటరీ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని బీఎల్‌ఏ ఈ దాడులకు పాల్పడినట్లు తెలుసో ంది. అయితే, ఈ ఘటనల్లో సాధారణ ప్రజలు ఎవరూ ప్రాణాలు కోల్పోలేదని పాక్ సిబ్బంది తెలిపా రు. ఈ ఘటన నేపథ్యంలో అన్ని ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.ఈ దాడులపై పాక్ అధికారు స్పందిస్తూ.. బీఎల్‌ఏ సమన్వయంతో దాడులు చేసినప్పటికీ.. సరైన స్థాయిలో అమలు చేయలేదన్నారు. భద్రతా సిబ్బంది వేగంగా స్పందించడం వల్ల నష్ట తీవ్రత తక్కువగా ఉందని పాక్ అధికారులు తెలిపారు. పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌లో కొన్నేళ్లుగా తిరుగుబాటు ఉద్యమం నడుస్తోం ది. పాకిస్తాన్ నుంచి వేరుపడాలని కోరుతూ బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ కొన్నేళ్లుగా ప్రయత్నిస్తో ంది. ఈ నేపథ్యంలో దళాలలకు, బీఎల్‌ఏకు మధ్య నిరంతరం ఘర్షణ కొనసాగుతూనే ఉంది.

# ఇతర దేశాల నుంచి అప్పులు తెచ్చాం చాలా సిగ్గుగా అనిపించింది: పాక్ ప్రధాని

**పాకిస్థాన్ :** చాలా కాలంగా ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతున్న పాకిస్థాన్ అప్పులతోనే నెట్టుకొస్తోంది. మిత్రదేశాల నుంచి రుణాలు తీసుకుని కాలం గడుపుతోంది. ఈ అప్పుల గురించి పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ తాజాగా మాట్లాడారు. మిత్ర దేశాలకు వెళ్లి అప్పులు అడగడం చాలా సిగ్గుగా అనిపించిందని అందరి ముందు ఆయన అంగీకరించారు. తాజాగా ఇస్లామాబాద్‌లో ఎగుమతిదారులు, వ్యాపారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు 'ఆర్మీ చీఫ్ మునీర్, నేను కలిసి రహస్యంగా మిత్ర దేశాల వద్దకు వెళ్లి అప్పులు అడిగాం. అలా అడగడం నాకు చాలా సిగ్గుగా అనిపించింది. ఎవరి దగ్గరైనా అప్పులు తీసుకోవడం ఆత్మగౌరవానికి పెద్ద దెబ్బ. వారు ఏమి డిమాండ్ చేసినా సరే.. అంగీకరించి తీరాల్సిందే. అయితే చాలా దేశాలు రుణాలు ఇచ్చే విషయంలో నిరాశపరచలేదు. పరిస్థితులతో సంబంధం లేకుండా పాక్‌కు మద్దతుగా నిలిచిన సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, చైనా వంటి దేశాలకు ధన్యవాదాలు' అని షరీఫ్ వ్యాఖ్యానించారుపాకిస్థాన్‌కు ఆర్థిక సహాయం చేసిన దేశాల్లో చైనా మొదటి స్థానంలో ఉందని షరీఫ్ అన్నారు ). ఇతర దేశాల నుంచి అప్పులు తీసుకోవాల్సి రావడంపై షరీఫ్ గతంలో కూడా నిరాశ వ్యక్తం చేశారు. అయితే పాక్ ఆర్థిక పరిస్థితి ప్రకారం అప్పులు చేయక తప్పని పరిస్థితి నెలకొందని గతంలో అసహాయత వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌లో నిరుద్యోగం, పేదరికం పెరిగిపోవడం గురించి ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# తిరువనంతపురంలో ఇషాన్ మెరుపులుసూర్య చెడుగుడు




: తిరువనంతపురంలోని గ్రీన్‌ఫీల్డ్ స్టేడియం సాక్షిగా టీమిండియా సిక్సర్ల సునామీ సృష్టించింది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదో టీ20లో భారత బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగిపోతున్నారు. ముఖ్యంగా యువ సంచలనం ఇషాన్ కిషన్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కివీస్ బౌలర్లను ఒక ఆట ఆడుకుంటున్నారు. ఇద్దరూ పోటీపడి మరీ మెరుపు హాఫ్ సెంచరీలతో విరుచుకుపడ్డారు.మధ్యాహ్నం నుంచి తిరువనంతపురంలో వాతావరణం క్రికెట్ ఫీవర్‌తో నిండిపోయింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టుకు ఆరంభంలోనే చిన్న షాక్ తగిలింది. లోకల్ స్టార్ సంజు శాంసన్ (6) మరోసారి నిరాశపరచగా, అభిషేక్ శర్మ (30) మెరుపులు మెరిపించి అవుట్ అయ్యాడు. కానీ ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశారు. ఈ జోడీ మూడో వికెట్‌కు కేవలం 46 బంతుల్లోనే 100 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది.ముఖ్యంగా ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్ హైలైట్‌గా నిలిచింది. ఇషాన్ 12వ ఓవర్‌లో కివీస్ స్టార్ స్పిన్నర్ ఈష్ సోధిని టార్గెట్ చేసి ఏకంగా 29 పరుగులు రాబట్టాడు. నాలుగు ఫోర్లు, రెండు భారీ సిక్సర్లతో సోధిని ఊచకోత కోశాడు. ఇషాన్ కేవలం 28 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. మరోవైపు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తనదైన శైలిలో 360 డిగ్రీల షాట్లతో కేవలం 26 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్కును అందుకున్నాడు. ఈ మ్యాచులో చూపిన పర్ఫామెన్సుతో ఇషాన్ వరల్డ్ కప్ లో తన స్థానాన్ని పటిష్టం చేసుకున్నాడు.ప్రస్తుతం 14 ఓవర్లు ముగిసేసరికి భారత్ 2 వికెట్ల నష్టానికి 178 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్ 82 పరుగులతో తన సెంచరీ దిశగా దూసుకెళ్తుండగా, సూర్యకుమార్ యాదవ్ 50 పరుగుల తర్వాత స్టంప్ అవుట్ అయ్యాడు. కివీస్ బౌలర్లు ఎన్ని మార్పులు చేసినా, ఈ ఇద్దరు బ్యాటర్లను అడ్డుకోవడం అసాధ్యంగా కనిపిస్తోంది. ఇదే జోరు కొనసాగితే టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 250 పరుగుల మైలురాయిని దాటినా ఆశ్చర్యపోనక్కర్లేదు. టీ20 వరల్డ్ కప్ 2026కు ముందు భారత జట్టు ఇంతటి పటిష్టమైన ఫామ్‌లో ఉండటం అభిమానుల్లో జోష్ నింపుతోంది.

# బడ్జెట్‌కి ముందు స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల రక్తపు కన్నీళ్లు!

## ఎన్ని లక్షల కోట్ల నష్టమో తెలిస్తే షాక్ అవుతారు!



2017 నుండి ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టే సంప్రదాయం ప్రారంభమైంది. ఈ సంప్రదాయం 2026 బడ్జెట్‌తో 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. అయితే స్టాక్ మార్కెట్ దృక్కోణం నుండి బడ్జెట్‌కు ముందు జనవరిలో పెట్టుబడిదారులకు చాలా నష్టాన్ని మిగిల్చింది. ఈ 10 సంవత్సరాలలో స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులకు కేవలం రెండు సంవత్సరాలు మాత్రమే గణనీయమైన లాభాలు వచ్చాయి. మరో రెండేళ్లు నష్టాలు లేనప్పటికీ, లాభాలు సంతోషించేంతగా లేవు. అయితే బడ్జెట్‌కు ముందు జనవరిలో స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు రక్తపు కన్నీళ్లు పెట్టుకోవాల్సిన ఆరు సందర్భాలు ఉన్నాయి. పెట్టుబడిదారులు లక్షల కోట్ల రూపాయలు కోల్పోయారు. ముఖ్యంగా గత రెండు సంవత్సరాలుగా పెట్టుబడిదారులు రూ.33 లక్షల కోట్ల రూపాయలకు పైగా నష్టాలను చవిచూశారు. జనవరి 2025లో పెట్టుబడిదారులు సుమారు రూ.18 లక్షల కోట్ల రూపాయల నష్టాలను చవిచూశారు.జనవరిలో స్టాక్ మార్కెట్ క్షీణతప్రస్తుత సంవత్సరంలో బడ్జెట్‌కు ముందు జనవరిలో సెన్సెక్స్ 3.46 శాతం క్షీణించింది. 2025లో ఇది 0.81 శాతం తగ్గింది. 2024లో జనవరిలో సెన్సెక్స్ 0.68 శాతం క్షీణించింది. గత 10 సంవత్సరాలలో జనవరిలో ఇదే విధమైన రిజల్ట్స్ వచ్చాయి. కొన్ని జనవరి నెలలు పెట్టుబడిదారులకు లాభాలను తెచ్చిపెట్టగా, మరికొన్ని గణనీయమైన నష్టాలను చవిచూశాయి. అయితే స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారుల లాభాలు, నష్టాలు దీూజు మార్కెట్ క్యాప్‌తో ముడిపడి ఉన్నాయి.ఈ 6 సంవత్సరాలు పీడకలే!2019, 2021, 2022, 2023, 2025, 2026 ఈ ఆరు సంవత్సరాలలో జనవరిలో బడ్జెట్ ముందు పెట్టుబడిదారులు తీవ్రంగా నష్టపోయారు. జనవరి 2025, జనవరి 2026లో పెట్టుబడిదారులు గణనీయమైన నష్టాలను చవిచూశారు. 2026లో స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు జనవరిలో రూ.15,76,997.76 కోట్ల నష్టాలను చవిచూశారు. గత సంవత్సరం జనవరిలో బడ్జెట్ ముందు పెట్టుబడిదారులు రూ.17,93,014.9 కోట్ల నష్టాలను చవిచూశారు. 2021 నుండి 2023 వరకు వరుసగా మూడు సంవత్సరాలు జనవరిలో బడ్జెట్ ముందు స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు డబ్బును కోల్పోయారు. ఆ మూడు సంవత్సరాలలో నష్టాలు వరుసగా రూ.1,90,874.57 కోట్లు, రూ.1,59,004.37 కోట్లు రూ.12,15,087.95 కోట్లు. జనవరి 2019లో రూ.3,49,135.6 కోట్ల నష్టాలను చవిచూశారు.

# ఆరునూరైనా టీ20 ప్రపంచకప్‌లో 300 కొట్టేస్తారేమో ఆ రెండు జట్లు ఫ్లవర్ కాదు ఫైర్



టీ20 ప్రపంచకప్ 2026కు సన్నాహాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఫిబ్రవరి 7న మెగా ఈవెంట్ ప్రారంభం కానున్న నేపథ్యంలో, క్రికెట్ అభిమానులలో ఉత్సాహం పెరుగుతోంది. ఈ టోర్నీలో భారత్ హాట్ ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ లాంటి బలమైన జట్లపైనా భారీ అంచనాలు నెలకొన్నాయి. టీ20 క్రికెట్‌లో ఏ జట్టును తేలిగ్గా అంచనా వేయలేమని మాజీ క్రికెటర్లు ఓవర్ కాన్ఫిడెన్స్‌కు పోకుండా పక్కా ప్రణాళికతో ఆడాలని సూచిస్తు న్నారు.ఈసారి భారత్ ఆతిథ్యం ఇస్తున్నందున ప్రపంచకప్ మ్యాచ్‌లలో భారీ స్కోర్లు ఖాయమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ టోర్నీలో 300కు పైగా స్కోర్లు నమోదైనా ఆశ్చర్యపోనక్కర్లేదని వాదనలు వినిపిసు_్తన్నాయి. ఇదే అంశంపై టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. టీ20 ప్రపంచకప్‌లో భారత్, ఆస్ట్రేలియా జట్లు 300 పరుగులు సాధించే సత్తా కలిగి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రెండు జట్లలోనూ విధ్వంసకర ఆటగాళ్లు ఉన్నారని, టాప్ ఆర్డర్‌లో బ్యాటర్లు శతకాలు నమోదు చేస్తే 300 మార్కును అందుకోవడం కష్టమేమీ కాదని రవిశాస్త్రి స్పష్టం చేశారు.నిజానికి ఆస్ట్రేలియా, టీమిండియా రెండు జట్లు బలంగానే ఉన్నాయి. అయితే, స్వదేశంలో ఆడటం టీమిండియాకు అదనపు ప్రయోజనమని చెప్పాలి. భారత జట్టు బ్యాటింగ్ లోతును కలిగి ఉంది. బౌలింగ్ విభాగంలోనూ బలంగా కనిపిస్తోంది. టీ20 ప్రపంచకప్‌కు ముందు కావాల్సినంత మ్యాచ్ ప్రాక్టీస్ కూడా టీమిండియాకు లభించింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్నందున కొంత ఒత్తిడి ఉంటుంది. ఆ ఒత్తిడిని అధిగమించగలిగితే టీమిండియాకు తిరుగుండదు. ఫీల్డింగ్‌లో పొరపాట్లు చేయకుండా సరైన ప్రణాళికతో ఆడితే, భారత్ బ్యాక్ టు బ్యాక్ టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టుగా నిలుస్తుంది.ఆస్ట్రేలియా జట్టు లైనప్ కూడా పటిష్టంగా ఉంది. ట్రావిస్ హెడ్, గ్లెన్ మ్యాక్స్ వెల్, మిచెల్ మార్ష్, కామెరూన్ గ్రీన్, జోష్ ఇంగ్లిస్, టిమ్ డేవిడ్ వంటి ఆటగాళ్లతో ఆసీస్ బ్యాటింగ్ కూడా బలంగా కనిపిస్తోంది. అందుకే రవిశాస్త్రి భారత్, ఆస్ట్రేలియాకు 300 పరుగులు సాధించే సత్తా ఉందని నొక్కిచెప్పారు. ఈసారి టీ20 ప్రపంచకప్‌లో ఏ జట్టు రికార్డులు క్రియేట్ చేస్తుందనేది ఆసక్తి రేపుతోంది.

# పన్ను వ్యవస్థలో మార్పులు ఉంటాయా? పాత పన్ను విధానం రద్దు చేస్తారా?




ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1, 2026న కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే, సాధారణ పౌరులు, పన్ను చెల్లింపుదారులు, ముఖ్యంగా ఉపాధిలో ఉన్నవారు, ఆదాయపు పన్నుదారులు మార్పులను నిశితంగా పరిశీలిస్తున్నారు. చెల్లించాల్సిన ప న్ను మొత్తం మీరు పాత లేదా కొత్త పన్ను విధానంలో మీ ఆదాయపు ప న్ను రిటర్న్‌ను దాఖలు చేస్తారా? దానిపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. కొత్త పన్ను వ్యవస్థను ప్రవేశపెట్టినప్పటి నుండి, పన్ను చెల్లింపుదారుల మనస్సులలో ఒక ప్రధాన ప్రశ్న మెదులుతోంది. భవిష్యత్తులో పాత పన్ను వ్యవస్థను పూర్తిగా రద్దు చేస్తారా? 2026 బడ్జెట్‌కు ముందు నిర్వహించిన సర్వేలో చాలా మంది పన్ను నిపుణులు ప్రభుత్వం పాత పన్ను వ్యవస్థను తొలగించే దిశగా క్రమంగా అడుగులు వేయవచ్చని విశ్వసిస్తున్నారు. అయితే ఈ ప్రక్రియ దశలవారీగా జరుగుతుంది.కొత్త జం పాత పన్ను విధానం: ముఖ్యమైన తేడాలు ఏమిటి?కొత్త, పాత పన్ను వ్యవస్థల మధ్య అతిపెద్ద వ్యత్యాసం పన్ను స్లాబ్‌లు, తగ్గింపులు. కొత్త పన్ను వ్యవస్థ అధిక ఆదాయాలపై తక్కువ పన్ను రేట్లను కలిగి ఉంది. కానీ తక్కువ మినహాయింపులు, తగ్గింపులను అందిస్తుంది. మరోవైపు పాత వ్యవస్థ అధిక పన్ను స్లాబ్‌లను కలిగి ఉంది. కానీ వివిధ రకాల మినహాయింపులు, తగ్గింపులను అందిస్తుంది. కొత్త పన్ను వ్యవస్థ అధిక ప్రాథమిక మినహాయింపు పరిమితిని కలిగి ఉంది. సెక్షన్ 87ూ కింద మినహాయింపుతో జీతం పొందే వ్యక్తుల ఆదాయం సుమారు రూ.12.75 లక్షల వరకు (ప్రామాణిక మినహాయింపుతో సహా) పన్ను రహితంగా మారుతుంది. సరళంగా చెప్పాలంటే ఒక వ్యక్తి నెలకు రూ.1 లక్ష సంపాదిస్తే, వారు సున్నా పన్ను చెల్లిస్తారు. మరోవైపు పాత పన్ను వ్యవస్థ 80జ 80ణ (ఆరోగ్య బీమా), బ్యాంకు వడ్డీపై 80ుూ, గృహ రుణ వడ్డీతో సహా అనేక మినహాయింపులను అందిస్తుంది.కొత్త పన్ను వ్యవస్థను ఎందుకు ప్రవేశపెట్టారు?పన్ను వ్యవస్థను సరళీకృతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం. అధిక మినహాయింపులు, తగ్గింపులు పన్ను దాఖలును క్లిష్టతరం చేస్తాయి. కాగితపు పనిని పెంచుతాయి. 2020 బడ్జెట్‌లో పన్ను చట్టాలను సరళీకృతం చేయడానికి, సాధారణ పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించడానికి కొత్త పన్ను వ్యవస్థను ప్రవేశపెట్టినట్లు ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, పాత వ్యవస్థ నుండి మినహాయింపులను దీర్ఘకాలంలో తొలగించవచ్చని ప్రభుత్వం ప్రారంభం నుండి సూచిస్తోంది. అందుకే ప్రతి బడ్జెట్‌లో కొత్త పన్ను వ్యవస్థను మరింత ఆకర్షణీయంగా మారుస్తున్నారు.కొత్త పన్ను వ్యవస్థకు పెరుగుతున్న ప్రజాదరణ:జ్ ఇండియాలో టాక్స్ పార్టనర్ అయిన సురభి మార్వా ప్రకారం.. 2024-25 అసెస్‌మెంట్ సంవత్సరంలో దాదాపు 72% మంది పన్ను చెల్లింపుదారులు కొత్త పన్ను వ్యవస్థను ఎంచుకు న్నారు. ఇది వేగంగా స్వీకరించడాన్ని స్పష్టంగా సూచిస్తుంది. గత రెండు బడ్జెట్‌లలో ప్రభుత్వం కొత్త వ్యవస్థ కింద పెరిగిన మినహాయింపులు, అధిక పన్ను రహిత పరిమితులు, ప్రామాణిక తగ్గింపులు వంటి ప్రయోజనాలను ప్రవేశపెట్టింది. 2025-26లో కొత్త వ్యవస్థను ఎంచుకునే వారి సంఖ్య మరింత పెరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు.పాత పన్ను విధానం ఉండదా?పొదుపు, గృహ రుణాలను ప్రోత్సహించడానికి పాత వ్యవస్థ ఇప్పటికీ అవసరమని చాలా మంది నిపుణులు విశ్వసిస్తున్నారు. అందువల్ల దానిని వెంటనే రద్దు చేయడం కష్టం. రెండు పన్ను వ్యవస్థలు ఉండటం గందరగోళాన్ని సృష్టిస్తుందని, పన్ను దాఖలు ఉద్దేశ్యాన్ని దెబ్బతీస్తుందని కొందరు నిపుణులు అంటున్నారు. దీర్ఘకాలిక పెట్టుబడి ప్రణాళికలు ఉన్న వ్యక్తులు సులభంగా పరివర్తన చెందడానికి పాత వ్యవస్థను మరికొన్ని సంవత్సరాలు కొనసాగించడానికి అనుమతిస్తారని మరికొందరు భావిస్తున్నారు. మొత్తంమీద రాబోయే సంవత్సరాల్లో పాత వ్యవస్థ స్వయంచాలకంగా తక్కువగా ఉపయోగించే అవకాశం ఉందరి, ప్రభుత్వం కొత్త పన్ను వ్యవస్థను చాలా ఆకర్షణీయంగా మారుస్తోందని సూచనలు కనిపిస్తున్నాయి.

# పాకిస్థాన్‌పై వైభవ్ రికార్డ్ వీక్ వరల్డ్ కప్‌లో బదులు తీర్చుకుంటాడా?



అండర్-19 వరల్డ్ కప్ 2026లో అసలైన సమరానికి సమయం ఆసన్నమైంది. ఫిబ్రవరి 1వ తేదీన క్రికెట్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే భారత్ వర్సెస్ పాకిస్థాన్ మహా సంగ్రామం జరగనుంది. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌లో అందరి కళ్లు టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపైనే ఉన్నాయి. ఐపీఎల్ వేలంలో రికార్డు ధర పలికి వార్తల్లో నిలిచిన వైభవ్, ఈ మ్యాచ్‌లో చెలరేగితే భారత్‌కు విజయం నల్లేరుపై నడకే. అయితే పాకిస్థాన్‌పై వైభవ్‌కు ఉన్న గత రికార్డులు మాత్రం అంత ఆశాజనకంగాలేవు. ఈ నేపథ్యంలో పాత లెక్కలు సరిచేయడానికి వైభవ్ సిద్ధమవుతున్నాడు.వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు పాకిస్థాన్‌పై మూడు అండర్-19 వన్డేలు ఆడాడు. అయితే ఈ మూడు మ్యాచ్‌ల్లో కలిపి అతను చేసిన పరుగులు కేవలం 32 మాత్రమే. సగటు కేవలం 10.66గా ఉంది. గత ఏడాది జరిగిన అండర్-19 ఆసియా కప్ ఫైనల్లో భారత్ ఓడిపోయినప్పుడు, వైభవ్ చేసిన 26 పరుగులే పాకిస్థాన్‌పై అతని అత్యధిక స్కోరు. అంటే, ఒక స్టార్ బ్యాటర్‌గా గుర్తింపు తెచ్చుకున్న వైభవ్‌కు పాక్ ఒక పెద్ద సవాలుగా మారింది. ఈసారి వరల్డ్ కప్ వేదికగా తనపై ఉన్న విమర్శలకు సమాధానం చెప్పడమే కాకుండా, తన వ్యక్తిగత రికార్డును మెరుగుపరుచుకునేందుకు ఇది గొప్ప అవకాశం.పాకిస్థాన్‌ను ఓడించడం కేవలం ప్రతిష్టాత్మకమే కాదు, టెక్నికల్‌గా కూడా భారత్‌కు చాలా ముఖ్యం. రేపటి మ్యాచ్‌లో భారత్ గెలిస్తే, పాకిస్థాన్ టోర్నీ నుంచి దాదాపు నిష్క్రమించినట్టే. ఈ మ్యాచ్ గురించి వైభవ్ సహచర ఆటగాళ్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కెప్టెన్ ఆయుష్ మ్హాత్రే, విహాన్ మల్హోత్రా, అభిజ్ఞాన్ కుండు, దీపేష్ దేవేంద్రన్, హేనిల్ పటేల్ ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ ఆటగా పరిగణిస్తూనే, తమ అత్యుత్తమ ప్రదర్శన ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఒత్తిడికి లోనుకాకుండా సహజ సిద్ధమైన ఆట ఆడటమే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు.అండర్-19 వరల్డ్ కప్ చరిత్రను తిరగేస్తే భారత్, పాకిస్థాన్ జట్లు ఇప్పటివరకు 10 సార్లు తలపడ్డాయి. విశేషమేమిటంటే..రెండు జట్లు తలో 5 మ్యాచ్‌లు గెలిచి సమానంగా ఉన్నాయి. ఈ రికార్డును బట్టి చూస్తే రేపటి మ్యాచ్ ఎంత హోరాహోరీగా సాగనుందో అర్థం చేసుకోవచ్చు. భారత్ తన ఆరో విజయం కోసం చూస్తుంటే, పాక్ తన ఆధిపత్యాన్ని చాటుకోవాలని తహతహలాడుతోంది. వైభవ్ సూర్యవంశీ క్రీజులో నిలబడితే పాక్ బౌలర్లకు కష్టాలు తప్పవు.

# ఒక్క రోజే రూ.85 వేలు తగ్గిన వెండి బంగారం ఎంత తగ్గిందంటే



బంగారం, వెండి ధరలు కొత్త రికార్డులను సృష్టిస్తు న్నాయి. అయితే, శుక్రవారం అవి గణనీయంగా తగ్గాయి. 24 గంటల్లో వెండి కిలోకు ఏకంగా రూ.85,000 వరకు తగ్గింది. గురువారం కిలోకు రూ.4.20 లక్షలకు చేరుకున్న తర్వాత, శు క్రవారం మధ్యాహ్నం 3:30 గంటలకు వీజశ మార్చి ఫ్యూచర్స్ వెండి రూ.3.35 లక్షలకు పడిపోయిందిఇంతలో శుక్రవారం బంగారం ధర కూడా గణనీయంగా పడిపోయింది. 10 గ్రాములకు రూ.193,096 గరిష్ట స్థాయికి చేరుకున్న తర్వాత బంగారం రూ.25,500 తగ్గి రూ.167,406కి చేరుకుంది. ఇక దేశీయంగా బంగారం, వెండి ధరలను చూస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,69,190 వద్ద ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,090 ఉంది.ప్రస్తుతం దేశీయ మార్కెట్లో కిలో వెండి ధర రూ.3,95,000 వద్ద ట్రేడవుతోంది. హైదరాబాద్ లో మాత్రం కాస్త ఎక్కువగానే ఉంది. ఇక్కడ రూ.4,0,900 వద్ద ట్రేడవుతోంది. అయితే ప్రతి రోజు ఉదయం 10-11 గంటల సమయాల్లో బంగారం, వెండి ధరలు అప్‌డేట్ అవుతుంటాయి. ఆ సమయంలో ధరలు మరింత తగ్గే అవకాశాలు ఉన్నాయి.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,69,190 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,55,090 వద్ద కొనసాగుతోంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,69,190 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,55,090 వద్ద కొనసాగుతోంది.దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,69,340 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,55,240 వద్ద కొనసాగుతోంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,69,190 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,55,090 వద్ద కొనసాగుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,72,900 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,58,490 వద్ద కొనసాగుతోంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,69,190 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,55,090 వద్ద కొనసాగుతోంది.

# రజనీకాంత్ సినిమాకు రూ.40 కోట్ల నష్టం



భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా వందల కోట్లు కొల్లగొట్టింది. అయితే ఈ సినిమాకు వచ్చిన వసూళ్లు ఒక ఎత్తయితే, రాకుండా పోయిన వసూళ్లు మరో ఎత్తు. కేవలం ఒకే ఒక కారణం వల్ల ఈ సినిమాకు రావాల్సిన సుమారు 50 కోట్ల రూపాయల ఆదాయం గాలిలో కలిసిపోయింది. సాధారణంగా ఏ దర్శకుడైనా తన సినిమాకు ఎక్కువ వసూళ్లు రావాలని కోరుకుంటారు. కానీ ఈ డైరెక్టర్ మాత్రం తన విజన్ దెబ్బతినకూడదని ఆ భారీ మొత్తాన్ని వదులుకోవడానికి సిద్ధపడ్డారు. సెన్సార్ బోర్డుతో ఆయన చేసిన పోరాటం ఏంటి? రజనీకాంత్ లాంటి స్టార్ సినిమాకు 'ఏ' రేటింగ్ రావడం వెనుక ఉన్న అసలు కారణమేంటో చూద్దాం.తాజా ఇంటర్వ్యూలో లోకేశ్ కనగరాజ్ 'కూలీ' వసూళ్లపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు '(పెద్దల కు మాత్రమే) రేటింగ్ ఇవ్వడం వల్ల సుమారు 40 నుంచి 50 కోట్ల రూపాయల వరకు వసూళ్లు తగ్గాయని ఆయన అంగీకరిం చారు. సెన్సార్ బోర్డు సభ్యులు ఈ సినిమాలో దాదాపు 35 కట్స్ సూచించారట. ముఖ్యంగా సినిమాలో చూపించిన 'ఎలక్ట్రిక్ క్రిమేషన్' సీన్ తో పాటు కొన్ని హింసాత్మక దృశ్యాలపై బోర్డు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ సన్నివేశాలను తొలగిస్తే సినిమా ఇంపాక్ట్ తగ్గిపోతుందని భావించిన లోకేశ్, ఎడిట్ చేయడానికి అస్సలు ఒప్పుకోలేదు. ఫలితంగా సినిమాకు 'ఏ' రేటింగ్ వచ్చింది, దీనివల్ల ఫ్యామిలీ ఆడియన్స్, పిల్లలు థియేటర్లకు రావడం తగ్గి రెవెన్యూ దెబ్బతింది. 400 కోట్లు వచ్చినా. రజనీకాంత్ 'కూలీ' చత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లనే సాధించింది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 400 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ సినిమాను దాదాపు 350 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించడంతో ఇది కాస్ట్ ఫెయిల్యూర్‌గా మిగిలిపోయింది. వసూళ్లు బాగున్నప్పటికీ, భారీ నిర్మాణ వ్యయం కారణంగా పంపిణీదారులకు ఆశించిన స్థాయిలో లాభాలు రాలేదని ఇండస్ట్రీ టాక్. సెన్సార్ రేటింగ్ గనుక '' వచ్చి ఉంటే ఈ సినిమా కచ్చితంగా లాభాల్లోకి వెళ్లేదని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం లోకేశ్ కనగరాజ్ డైరీ ఫుల్ గా ఉంది. ఆయన తర్వాతి ప్రాజెక్టుల లైనప్ చూస్తే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో లోకేశ్ ఒక భారీ యాక్షన్ సినిమా చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు (చ23). అనిరుధ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. ఆ తర్వాత కార్తీతో 'ఖైదీ 2' షూటింగ్ ప్రారంభమవుతుంది, ఇది 'లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్' లో భాగంగా రాబోతోంది. సూర్యతో 'రోలెక్స్ స్టాండ్ అలోన్' మూవీ, కమల్ హసన్‌తో 'విక్రమ్ 2' కూడా ప్లానింగ్ దశలో ఉన్నాయి. హీరోగానూ బిజీ. లోకేశ్ కనగరాజ్ కేవలం కెమెరా వెనుక ఉండే వ్యక్తి మాత్రమే కాదు, కెమెరా ముందు కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. గతంలో శ్రుతిహాసన్‌తో కలిసి ఒక మ్యూజిక్ ఆల్బమ్‌లో నటించిన ఆయన, త్వరలో అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో నటుడిగా కనిపించబోతున్నారని సమాచారం. రజనీకాంత్ కు వీరాభిమాని అయిన లోకేశ్, 'కూలీ' షూటింగ్ సమయంలో తలైవా తనకు ఇచ్చిన స్వేచ్ఛను ఎప్పుడూ గొప్పగా చెప్పుకుంటారు. అయితే రజనీకాంత్ తదుపరి చిత్రాల్లో లోకేశ్ నటిస్తున్నట్లు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక సమాచారం లేదు. రజనీకాంత్ -- కమల్ హాసన్ కాంబినేషన్లో లోకేశ్ ఒక సినిమా చేయాల్సి ఉంది. కానీ ఆ దిగ్గజ నటులు ఇద్దరూ ఒక వినోదాత్మకసినిమా చేయాలని కోరుకోగా, తాను కేవలం డార్క్ యాక్షన్ చిత్రాలే తీయగలనని చెప్పి లోకేశ్ ఆ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నారు. ఇప్పుడు ఆ క్రేజీ ప్రాజెక్టును సిబి చక్రవర్తి డైరెక్ట్ చేస్తున్నారు. సినిమా పట్ల లోకేశ్ కనగరాజ్ కు ఉన్న నిబద్ధత 'కూలీ' విషయంలో స్పష్టంగా కనిపిస్తుంది. కలెక్షన్ల కంటే తన క్రియేటివిటీకే ఆయన ప్రాధాన్యత ఇచ్చారు.

# అలాంటి డ్రెస్‌లో రా నీ బాడీ చూడాలి అన్నాడు



దక్షిణాది సినిమా ఇండస్ట్రీలో అందం కన్నా అభినయానికి ప్రాధాన్యమిచ్చే హీరోయిన్లలో ఐశ్వర్యా రాజేశ్ ఒకరు. తెలుగుతో పాటు తమిళ భాషల్లో స్టార్ హీరోయిన్ గా వెలుగొందుతోందీ అందాల తార. ఓ వైపు సీనియర్ హీరోల సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తూనే మరోవైపు లేడీ ఓరియంటెడ్ సినిమాలతోనూ మెప్పిస్తోందీ ముద్దుగుమ్మ. గతేడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకుంది ఐశ్వర్య. వెంకటేశ్‌కు భార్య భాగ్యలక్ష్మి పాత్రతో అందరిమన్ననలు అందుకుంది. ప్రస్తుతం తెలుగు సినిమాలతో పాటు తమిళ్ మూవీస్ లోనూ నటిస్తోన్న ఈ అందాల తార తాజాగా ఒక ఇంటర్వ్యూకు హాజరైది. ఇందులో తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఇదే సందర్భంగా గతంలో ఓ నిర్మాత చేతిలో తనకు ఎదురైన క్యాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని పంచుకుంది. 'నేనే కాదు.. ప్రతి ఒక్క అమ్మాయి ఏదొక టైమ్‌లో ఇలాంటి పరిస్థితి ఎదుర్కొని ఉంటుంది. ఒక నిర్మాత నాతో.. ' నైట్ అమ్మాయిలు దుస్తులు వేసుకుం టారు కదా.. నువ్వు ??అలాగే వేసుకుంటే 'ఐ వాంట్ సీ యువర్ బాడీ'అని నాతో అన్నారు. అది చూసి ఇలా ఎంతమంది అమ్మాయిలని చేసుంటారని నాకు అనిపించింది. నటన గురించి కాకుండా ఇలా మాట్లాడటం నన్ను చాలా బాధించింది' అని ఐశ్వర్య వాపోయింది. అయితే ఆ నిర్మాత ఎవరనే విషయం మాత్రం వెల్లడించలేదీ స్టార్ హీరోయిన్. డ్రస్సింగ్ గురించి ఏమన్నారంటే?కాగా ఆడవాళ్ల డ్రెస్‌ల విషయంపై స్పందించిన ఐశ్వర్య .. మనం సందర్భానికి తగినట్లుగా వేసుకోవడం మంచిదని సలహా ఇచ్చింది. ' మా ఇంట్లో మా బ్రదర్.. అమ్ములు ఈ డ్రెస్ బాగాలేదు అని చెబితే వెంటనే దానిని పక్కన పెట్టేస్తాను. నేను ఎప్పుడైనా ఫారెన్ వెళితే అక్కడ వెస్ట్రన్ డ్రస్సులు వేసుకుంటా. కానీ ఇక్కడ ఉన్నప్పుడు ఎవరి ఫీలింగ్స్ ని హర్ట్ చేయడం నాకు ఇష్టం లేదు. అసలు డ్రెస్సింగ్ పై నా ఒపీనియన్ చెప్పాలి అంటే.. రెస్పాన్సిబుల్ గా ఉండాలి అని అంటాను. ఎక్కడికైనా షాపింగ్ మాల్స్ ఓపెనింగ్ కి వెళితే అక్కడ జనాలు ఎలా ఉంటారో తెలుసు. కాబట్టి రివీలింగ్ డ్రస్సులు వేసుకోవడం మంచిది కాదు' అని చెప్పుకొచ్చిందీ అందాల తార

# ఆ రోజుల్లో లేడీస్ హాస్టల్‌లో ఎవరికీ కనపడకుండా ఉండేవాడిని



టాలీవుడ్ నటుడు హైపర్ ఆది తన కష్టకాలం, విజయాల వెనుక ఉన్న అనుభవాలను ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నాడు. బీటెక్ 80 శాతం మార్కులతో పూర్తి చేసి, ఒక కంపెనీలో ఉద్యోగం చేశానన్నాడు. అయితే, ముగ్గురు సోదరుల చదువుల కోసం కుటుంబం చేసిన దాదాపు 20 లక్షల అప్పును తీర్చడానికి అతడి జీతం సరిపోలేదు. జాబ్ సంతృప్తికరంగా లేకపోవడంతో, ఆ అప్పును తీర్చాలనే ఆలోచనతో తన కుటుంబానికి చెందిన మూడు ఎకరాల పొలాన్ని అమ్మకం పెట్టానని చెప్పాడు. ఉద్యోగంపై ఆసక్తి లేకపోవడంతో.. శని, ఆదివారాల్లో కృష్ణకాంత్ పార్క్‌లో ఫోన్‌తో చిన్న చిన్న షార్ట్ ఫిలిమ్స్ తీసి యూట్యూబ్‌లో పెట్టేవాడట. అత్తారింటికి దారేది క్లైమాక్స్ స్పూఫ్‌కు లక్ష వ్యూస్ రావడంతో, అదిరే అభి నుంచి మెసేజ్ వచ్చిందని.. తద్వారా జబర్దస్త్‌లోకి అడుగుపెట్టానని హైపర్ ఆది తెలిపాడు. తాను ఉద్యోగం మానేసిన తర్వాత తల్లిదండ్రులు బాధపడ్డారని చెప్పుకొచ్చాడు. జబర్దస్త్‌లో మొదట చిన్న రోల్స్ చేశాక, బంధువులు విమర్శించారు. మూడు-నాలుగు నెలలు ఇంటికి ఫోన్ చేయలేదు. కష్ట కాలంలో బంధువుల లేడీస్ హాస్టల్‌లో కింద గదిలో ఎవరికీ తెలియకుండా రహస్యంగా ఉన్నాను.కేవలం ఆర్టిస్ట్‌గా నెట్టుకురావడం కష్టం అని తెలుసుకుని, స్కిట్‌లకు డైలాగులు రాయడం మొదలుపెట్టానని హైపర్ ఆది తెలిపాడు. అభి అన్న లేని సమయంలో ఒక స్కిట్‌కు పూర్తిగా డైలాగులు రాసి హిట్ కొట్టానన్నాడు హైపర్ ఆది. ఆ తర్వాత రైటర్‌గా, ఆర్టిస్ట్‌గా ఎదిగి, చివరకు నాగబాబు, రోజా, నితిన్ భరత్ లాంటివారి ప్రోత్సాహంతో టీమ్ లీడర్‌గా మారానని చెప్పుకొచ్చాడు. అప్పు తీర్చడానికి అమ్మిన పొలం కంటే ఎక్కువ భూమిని తిరిగి కొనుగోలు చేయడంతో పాటు.. ఆర్థికంగా కూడా స్థిరపడ్డానని స్పష్టం చేశాడు హైపర్ ఆది.



# చివరకు నన్నే మోసం చేశారు

తెలుగులో ఎంతోమంది టేలెంటెడ్ యంగ్ హీరోలు సినిమాలతో మెప్పిస్తున్నారు. వారిలో తిరువీర్ ఒకరు. మసూద సినిమాతో ప్రేక్షకులను మెప్పించాడు తిరువీర్. ఇటీవలే ప్రీవెడ్డింగ్ షూట్ అనే సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు, అలాగే ఇప్పుడు ఓ సుకుమారి అనే సినిమాలో నటిస్తున్నాడు. తిరువీర్ తన కొత్త చిత్రం టీజర్ విడుదల కార్యక్రమంలో పాల్గొని, తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రమోషన్స్, మార్కెటింగ్ కు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. నిర్మాతలు సినిమా చిత్రీకరణ పూర్తయిన తర్వాత, ముఖ్యంగా ప్రమోషన్ల దశకు వచ్చేసరికి ఆర్థికంగా అలసిపోతున్నారని, ఇది సినిమా ఫలితాలపై ప్రభావం చూపుతోందని ఆయన అభిప్రాయపడ్డారుఅన్నం బదులు అందం తింటుందా..!! సీరియల్‌లో సైడ్ యాక్టర్.. కానీ సినిమా హీరోయిన్లు కూడా పనికిరారు.తాను చేసిన మాసూద, పరేషాన్ వంటి చిత్రాలే తనను ఎంచుకున్నాయని, తాను ఎప్పుడూ ఒకే రకమైన పాత్రలకు పరిమితం కాలేదని తిరువీర్ స్పష్టం చేశారు. ప్రీ-వెడ్డింగ్ వంటి చిన్న చిత్రాలకు ఎంత అవసరమో అంతే ప్రచారం చేశారని, అయితే భగవంతుడు తన కెరీర్‌లోనే పెద్ద సినిమా కావడంతో ప్రమోషన్లు మరింత ముఖ్యమని ఆయన అన్నారు. ప్రీ-వెడ్డింగ్ సమయంలో తాను కారులో తిరుగుతూ, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ ప్రచారం చేశానని గుర్తుచేసుకున్నారు. మీడియా సపోర్ట్ చేసిందని, అయితే కొన్ని ఇంటర్వ్యూలు, సోషల్ మీడియా ప్రమోషన్లకు డబ్బు చెల్లించాల్సి వస్తుందనినేను విన్నాను.గోడకేసి కొట్టి, కటింగ్ ప్లేయర్‌తో మంగళసూత్రం తెంచాడు.. సింగర్ కౌసల్య జీవితంలో ఇంత విషాదమా..ప్రతిసారీ నిర్మాతలు ప్రమోషన్లకు డబ్బులు ఉన్నాయని హామీ ఇస్తారు.. కానీ చివరకు నేను మోసపోతున్నాను, చివరికి డబ్బులు లేవని, మార్కెట్ బాగాలేదని చెప్పి నిరాశ పరుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను అనేక సార్లు మోసపోయానని, ఈ పరిస్థితి 2026 నుండి పునరావృతం కాకూడదని ఆకాంక్షించారు. అయితే, మీడియాకు డబ్బు ఇవ్వాల్సివస్తుందన్నది నిర్మాతలు తనకు చెప్పిన సమాచారమేనని తిరువీర్ స్పష్టం చేశారు. తనకు మీడియాలో కొంతమంది వ్యక్తిగతంగా తెలుసునని, వారెప్పుడూ డబ్బు అడగలేదని అన్నారు. ప్రమోషన్ల విషయంలో ఎదుర్కొంటున్న సవాళ్లను ధైర్యంగా వెల్లడించడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

# ఎంటర్‌టైన్మెంట్ ముఖ్యం వారిని ఇబ్బంది పెట్టొద్దు



తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లోనూ భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న ఆ 'మక్కల్ సెల్వన్' ఇప్పుడు ఒక సాహసోపేతమైన అడుగు వేశారు. సాధారణంగా ఈ రోజుల్లో కమర్షియల్ హంగులు, భారీ డైలాగులు లేని సినిమాను ఊహించడం కష్టం. కానీ ఆయన మాత్రం మాటలు లేని ఒక మూకీ సినిమాతో పలకరించబోతున్నారు. కేవలం హావభావాలతోనే కథను నడిపిస్తూ, ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభూతిని ఇవ్వడానికి సిద్ధమయ్యారు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఆయన డైరెక్టర్లకు, నటీనటులకు ఇచ్చిన ఒక సూచన ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అవుతోంది. ఇంతకీ ఆ టాలెంటెడ్ నటుడు ఎవరు? ఆయన నటించిన ఆ విభిన్నమైన సినిమా సంగతులేంటో తెలుసుకుందాం. డైలాగ్స్ లేని ఎమోషన్స్. విజయ్ సేతుపతి ప్రస్తుతం అరవింద్ స్వామితో కలిసి 'గాంధీ టాక్స్' సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమా ప్రత్యేకత ఏంటంటే ఇందులో ఒక్క డైలాగ్ కూడా ఉండదు. కేవలం ఎమోషన్స్‌తోనే ప్రేక్షకులకు దగ్గరయ్యేందుకు ఈ ఇద్దరు దిగ్గజ నటులు సిద్ధమయ్యారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో విజయ్ సేతుపతి ఈ సినిమా గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ రోజుల్లో సినిమాలకు హైప్ క్రియేట్ చేయడానికి మేకర్స్ రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ సినిమా సహజంగా ఉంటేనే ప్రేక్షకులకు నచ్చుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పెరిగిన నమ్మకం. సాధారణంగా రెగ్యులర్ ఫార్మాట్ లో లేని సినిమాల పట్ల చిత్ర యూనిట్ లో ఒక రకమైన ఆందోళన ఉంటుంది. 'గాంధీ టాక్స్' టీమ్ కూడా మొదట అలాగే ఫీల్ అయ్యారట. అయితే సినిమా పూర్తి అయ్యాక కొంతమంది సన్నిహితులకు స్పెషల్ స్క్రీనింగ్ వేశారని, వారి నుంచి వచ్చిన పాజిటివ్ స్పందన చూశాక సినిమాపై నమ్మకం పెరిగిందని విజయ్ సేతుపతి తెలిపారు. అయితే స్నేహితులు ఇచ్చిన ఫీడ్ బ్యాక్ సినిమా మార్కెట్ కు ఏమాత్రం ఉపయోగపడదని ఆయన చమత్కరించారు. మొదట్లో ఈ సినిమా సూపర్ హిట్ అవుతుందని అందరూ ఆశలు పెట్టుకున్నారు, కానీ ఇప్పుడు సినిమా కచ్చితంగా హిట్ అవ్వాలని కోరుకుంటున్నామని ఆయన చెప్పుకొచ్చారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండటం విజయ్ సేతుపతి నైజం. ఆయన నటనలో ఉండే సహజత్వమే ఆయనను పాన్ ఇండియా స్టార్‌ను చేసింది. ఇప్పుడు అరవింద్ స్వామి లాంటి మరో టాలెంటెడ్ నటుడితో కలిసి ఆయన చేస్తున్న ఈ ప్రయోగం ఇండియన్ సినిమాలో ఒక మైలురాయిగా నిలుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. మాటలు లేకపోయినా, ఈ ఇద్దరు నటుల కళ్ళే కథను చెబుతాయని టీమ్ వర్గాలు చెబుతున్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీతం ఈ మూకీ సినిమాకు ప్రాణం పోయనుంది. సినిమా రంగంలో మార్పులు వస్తున్న తరుణంలో విజయ్ సేతుపతి లాంటి వారు ఇలాంటి ప్రయోగాలు చేయడం నిజంగా అభినందనీయం. 'గాంధీ టాక్స్' కేవలం ఒక నిశ్శబ్ద చిత్రం మాత్రమే కాదు, అది ఒక మౌన విప్లవం అని చెప్పాలి.

# హీరోల రెమ్యూనరేషన్లలో భారీ మార్పులు





నేడు ఒక స్టార్ హీరో సినిమా చేస్తున్నారంటే వంద నుంచి రెండు వందల కోట్ల వరకు డిమాండ్ చేస్తున్నారు. కానీ సరిగ్గా ఇరవై ఏళ్ల క్రితం పరిస్థితి ఎలా ఉండేదో తెలుసా? అప్పుడు టాలీవుడ్‌ను శాసించిన దిగ్గజ హీరోల పారితోషికం ఇప్పుడు ఒక చిన్న హీరో తీసుకునేంత కూడా ఉండేది కాదు. అప్పట్లో నంబర్ వన్ హీరోగా ఉన్న వ్యక్తి పారితోషికం పది కోట్లు దాటడమే ఒక పెద్ద సంచలనం. మరి అప్పటి టాప్ స్టార్స్ నుంచి ఇప్పటి పాన్ ఇండియా స్టార్స్ వరకు రెమ్యూనరేషన్ల ప్రయాణం ఎలా సాగిందో ఆ ఆసక్తికర విషయాలు తెలుసుకుందాం..కాలం మారుతున్న కొద్దీ తెలుగు సినిమా మార్కెట్ అద్భుతంగా విస్తరించింది. లక్షల నుంచి కోట్ల వరకు, ఆపై వందల కోట్ల వరకు హీరోల పారితోషికాలు పెరగడం టాలీవుడ్ ఎదుగుదలకు నిదర్శనం.మెగాస్టార్ చిరంజీవి2006 కాలంలో టాలీవుడ్ అగ్ర సింహాసనంపై ఉన్న వ్యక్తి చిరంజీవి. ఆ సమయంలో 'స్టాలిన్' వంటి భారీ చిత్రంలో నటిస్తున్న ఆయన పారితోషికం రూ. 10 కోట్లు. అప్పట్లో ఇదే అత్యధిక రెమ్యూనరేషన్. సినిమా మొత్తం కలెక్షన్లే రూ. 30 -- 40 కోట్లు ఉన్న ఆ రోజుల్లో 10 కోట్లు తీసుకోవడం అంటే అది మెగాస్టార్ స్టామినాకు నిదర్శనం. ప్రస్తుతం ఆయన ఒక్కో సినిమాకు రూ. 70 నుంచి 80 కోట్ల వరకు అందుకుంటున్నట్లు సమాచారం.నాగార్జున, బాలకృష్ణ, వెంకటేష్.సీనియర్ హీరోల్లో నాగార్జున అప్పట్లో 'శ్రీరామదాసు' వంటి సంచలన హిట్ సమయంలో రూ. 9 కోట్ల వరకు తీసుకునేవారట. ప్రస్తుతం ఆయన రెమ్యూనరేషన్ రూ. 15 నుంచి 20 కోట్ల మధ్య ఉందని టాక్. ఇక బాలకృష్ణ, వెంకటేష్ ఇద్దరూ 2006 ప్రాంతంలో సమానంగా రూ. 4 కోట్ల చొప్పున పారితోషికం అందుకునేవారు. 'లక్ష్మి', 'వీరభద్ర' వంటి సినిమాల సమయం అది. నేడు ఈ ఇద్దరు సీనియర్ స్టార్స్ ఒక్కో సినిమాకు రూ. 20 కోట్లకు పైగానే డిమాండ్ చేస్తున్నారు.మహేష్ బాబు, పవన్ కళ్యాణ్2006లో 'పోకిరి'తో ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసిన మహేష్ బాబు అప్పట్లో రూ. 5 కోట్లు తీసుకునేవారు. నేడు రాజమౌళి వంటి దర్శకులతో పని చేస్తూ వంద కోట్ల క్లబ్‌లో చేరిపోయారు. అటు పవన్ కళ్యాణ్ 'బంగారం', 'అన్నవరం' సినిమాల సమయంలో రూ. 3.5 కోట్లు అందుకునేవారు. వరుస హిట్లతో ఇప్పుడు ఆయన పారితోషికం 'ఓజీ' సినిమా నాటికి రూ. 100 కోట్ల మార్కును చేరడం విశేషం.యంగ్ టైగర్ ఎన్టీఆర్, ప్రభాస్ ఇరవై ఏళ్ల క్రితం ఎన్టీఆర్ వరుస ఫ్లాపుల్లో ఉన్నప్పటికీ రూ. 3.5 కోట్ల పారితోషికం అందుకునేవారు. నేడు 'ఆర్ఆర్ఆర్' తర్వాత ఆయన రేంజ్ మారిపోయి రూ. 80 నుంచి 100 కోట్లకు చేరింది. ఇక పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'పౌర్ణమి' సమయంలో కేవలం రూ. 2.5 కోట్లే తీసుకున్నారు. కానీ 'బాహుబలి' తర్వాత ఆయన క్రేజ్ ప్రపంచవ్యాప్తం కావడంతో ఇప్పుడు ఏకంగా రూ. 150 నుంచి 180 కోట్ల వరకు అందుకుంటున్నారు.మాస్ మహారాజా రవితేజ 'విక్రమార్కుడు' వంటి హిట్ సమయంలో రూ. 3.5 కోట్లు తీసుకునేవారు, ఇప్పుడు అది రూ. 20 కోట్లకు చేరింది.గోపీచంద్ అప్పట్లో కోటిన్నర తీసుకుంటే ఇప్పుడు రూ. 5 కోట్లు అందుకుంటున్నారు. అయితే అందరిలోకి షాకింగ్ మార్పు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ విషయంలోనే కనిపిస్తుందిహ్యాపీ' సినిమా సమయంలో కేవలం రూ. 1.5 కోట్లు తీసుకున్న బన్నీ, ఇప్పుడు 'పుష్ప 2' తర్వాత ఏకంగా రూ. 200 కోట్ల పారితోషికం అందుకుంటున్న హీరోగా రికార్డు సృష్టించారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794